ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phones: Editorial — 74003
Office — 72244

LARGEST CIRCULATED TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

Regd. A-30

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111232

ఆంధ్రభూమి చందారేటు

	వెండి	రోప్పు	పసుపు
	క్వింటా	క్వింటా	క్వింటా
	రు.	రు.	రు.
సంవత్సరానికి	30-60 —	30.00 —	38-0[illegible]
అర సంవత్సరానికి	15-30 —	16-00 —	20-0[illegible]
మూడు నెలలకు	7-65 —	8-50 —	10-5[illegible]
ఒక నెలకు	2-55	—	—

చివరి సారిగా వేలం అమ్మకం

రిసాలా అబ్దుల్లాలో సేవజయంతిలాల్ ధాన్‌శిశాయ్ కార్యాలయం మరియు బి దుర్గీస్ భవనంవెనుక మునిసిపల్ నెంబరు లేకుండా రోడ్డు పక్క నున్నఖాళీ కార్యాలయ గోడౌను పక్క గోడౌనులు నెం 5-2-494 497, 496 మరియు 491 శ్రీ మురారి మిల్ మరియు జనరల్ పోర్స్ మరియు సేవ్ పురాన్ కిష్టయ్య 22 ఆగస్టు 1965 ఆదివారం ఉదయం 10 గంటలకు చివరిసారిగా వేలం వేయబడును.

కిషన్ ఇండ్ లో ఆక్షనీర్స్
హాంకాలి 28-2-64, హైదరాబాద్

B.A.P.

సంపుటి 5 : సంచిక 318 ★ సికిందరాబాద్ 21-8-1965 శనివారం ★ 4 పేజీలు : 7 పైసలు

పాక్ దుండగులనుతరిమివేయడంలో కేంద్రానికిపూర్తిసహకారం

రాష్ట్ర దృఢ సంకల్పాన్ని వ్యక్తం చేస్తూ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

'పాదుషా అయూబ్' ఆజ్ఞపై వచ్చినటు పాక్ దుండగీడు ఒప్పుకోలు

అమృత్సర్, ఆగస్టు 20 (యు ఎన్ ఐ)

"పాదుషా అయూబ్" ఆజ్ఞ మేరకు తాను యుద్ధవిరమణరేఖ దాటి కాశ్మీర్‌లో ప్రవేశించానని మహమ్మద్ అఫ్జల్ నిన్న ఇక్కడ భారత సైనిక పరిశీలక దళానికి చెప్పాడు.

మహమ్మద్ అఫ్జల్‌ను కొన్నిరోజుల క్రితం కాశ్మీర్ అడవులలో భారత సైనికులు పట్టుకొన్నారు.

25వ ఏటనే కాశ్మీర్ పటాలానికి చెందిన అఫ్జల్ తన కంపెనీలో 180 మంది సిపాయిలున్నారని, దాని కి కెప్టెన్ సలీమ్ నాయకత్వం వహించారని చెప్పాడు చిన్న మెషిన్ గన్స్‌తో ఆ కంపెనీలోని ప్రతి సిపాయికి 200 రౌండ్ల మందు పొమగిన్ ఇచ్చారట. బర్మాలాదగ్గర ఉండే శీఘ్రబాద్ నుండి ఈ దళం కాశ్మీర్‌లో ప్రవేశించారు. ఇటీవలి దాడులలో పాల్గొన్న పాకిస్తానీ దుండగీడు అఫ్జల్ చెప్పిన మాటలన్నీ టేప్ రికార్డు చేశారు.

పంజాబ్ భాషా రాష్ట్రం ఏర్పాటే ఫతేసింగ్ ఆశయమని వివరణ

జలంధర్, ఆగస్టు 20

సెప్టెంబర్ 10వ తేదీ నుండి సంత్ ఫతేసింగ్ సాగించదలచిన అమరణ నిరాహారదీక్ష దేశంలో తీవ్ర పరిస్థితులకు దారితీయదని ఆకాలీ నాయకులు భావిస్తున్నారు.

కాశ్మీర్‌లో పాకిస్తానీయులు అక్రమంగా ప్రవేశించి అలజడి కలుగజేస్తున్న నేపథ్యంలో సంత్ ఫతేసింగుకు తెలియకపోలేదనీ భాషా ప్రాయుక్తంగా పంజాబ్ రాష్ట్రాన్ని ఏర్పరచటానికి ప్రధాన మంత్రి ప్రస్తుతం బాగ్దాదంలేనే కాలమనీ, తరువాత పంచితులు చక్కబడ్డప్పుడు తతిమ్మా విషయాలు నిర్ణయించవచ్చని వారు అన్నారు.

విధ్వంసకుల చర్యలను విజయవంతంగా అరికడుతున్న కాశ్మీర్ ప్రజలకు అభివాదన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 20

పాకిస్తానీ దుండగులు నిర్ణీత పథకం ప్రకారం ద్రోహబుద్ధితో కాశ్మీర్‌లోకి అక్రమంగా ప్రవేశించడంపట్ల క్రోధావేశాన్ని ప్రకటిస్తూ రాష్ట్ర అసెంబ్లీ నేడొక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించినది.

కాంగ్రెసు పక్షనాయకుడు శ్రీ కాట్టం రామమూర్తి ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని పక్షులందరూ కరతాళ ధ్వనులతో ఆమోదించారు.

అక్రమంగా ప్రవేశించి దుండగులు గాలించి పట్టుకొనడంలో భారతసైన్యం ప్రదర్శిస్తున్న ధైర్య సాహసాలను అతీర్మానం ప్రశంసించినది.

దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడటంలో తమ సంపూర్ణ సహకారాలు లభించ గలవని పక్ష కేంద్ర ప్రభుత్వానికి హామీ ఇచ్చినది.

తీర్మానంపై ప్రసంగిస్తూ రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ పి వి నరసింహారావు తీర్మానాన్ని అన్నివర్గాల పక్షులు బలపరచినందుకు హర్షాన్ని ప్రకటించారు. ఇది భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఇతర రాష్ట్రాలలో కూడా ఇటువంటి తీర్మానాలే ఆమోదించ బడగలవని ఆయన ఆశాభావం ప్రకటించారు.

చైనాదురాక్రమణ సమయంలో దేశ ఐక్యమత్యం పెరిగిందని అదే ఏమైక్యతను ప్రజలు నేడు కూడా చూపుతున్నారని ఆయన అన్నారు.

పాకిస్తాన్ విధ్వంసకుల కుతంత్రాలను విఫలంచేయడంలో విజయంసాధిస్తున్నందుకు ఆయన కాశ్మీర్ ప్రజలను ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని అభినందించారు.

పాకిస్తాన్ దుండగులతో పోరాటం సాగించడానికిగాను అవసరమైతే వారం రోజులలో తాను లక్షమంది ముస్లిం వలంటీర్లనైనా తయారుచేయగలనని షేక్ అబ్దుల్లా వలాహుద్దీన్ ఒవైసీ (ఇండిపెండెంట్) అన్నారు.

కాశ్మీర్‌లోకి పాకిస్తానీ దుండగులు చొచ్చుకొని రావడం ఇండియాపై పెద్ద దాడిజరపడానికి కాంది ప్రసావన అని కమ్యూనిస్టు పక్షనాయకుడు శ్రీ పి శివయ్య అన్నారు.

పాకిస్తానీ దుండగులు దాడిని ఎదుర్కొనడంలో కాశ్మీర్ ప్రజలు ప్రభుత్వం చేస్తున్న కృషిని శ్రీ కాట్టం శ్రీరామమూర్తి తమ ప్రసంగంలో ప్రశంసించారు. శాంతిని కాంక్షించే భారత దేశం దురాక్రమణకు గురావలసి వచ్చినందుకు దురాక్రమణను ప్రతిఘటించడానికి బలప్రయోగమే కాస్త అవలంబించక తప్పని పరిస్థితి వచ్చిందనీ ఆయన అన్నారు.

పాకిస్తానీ దుండగులకు పాకిస్తాన్ చైనాదేశాలు రెండూ శిక్షణ ఇస్తున్నవని ఆయన అన్నారు. పాక్ దుండగుల వద్ద పట్టుబడిన ఆయుధాలపై చైనా గుర్తులున్నవని ఆయన అన్నారు.

దేశంలో గూఢచారులుగా పనిచేస్తున్న వ్యక్తులను పట్టుకోవడంలో ప్రభుత్వం స్వాతంత్ర్య యోధుల సహకారాన్ని పొందాలని శ్రీ లక్ష్మణదాస్ కాంగ్రెసు సూచించారు.

దిజాతిసిద్ధాంతాన్ని ప్రచారంచేస్తున్న వర్గాలవారు ఈనాటికీ హైదరాబాద్‌లో ఉన్నారనీ దేశ ద్రోహ కార్యకలాపాలు పాల్గొన్నవి వర్గాలను అదుపులో ఉంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనీ శ్రీ వడదేమోతరం రామచంద్రరావు కోరారు.

కమ్యూనిస్టు దేశాలకు వ్యతిరేకంగా పన్నిన వ్యూహానికిగాను పశ్చిమ రాజ్యాలు కాశ్మీర్‌నుకూడా ఉపయోగించుకోవాలనుకుంటున్నవని కమ్యూనిస్టు పక్షనాయకుడు శ్రీ బి యలమంచిలి ఎన్ చౌదరి అన్నారు.

ఇండియాలోనూ ఆగ్నేయాసియాలోను పాకిస్తాని ఏజంట్లు పాల్గొన్నవి దుష్ప్రచారానికి వ్యతిరేకంగా సరియైన ఏర్పాట్లు చెయ్యాలని శ్రీ ఎమ్ ఎమ్ హషీమ్ (కాంగ్రెస్) విజ్ఞప్తి చేశారు.

ప్రజలలో అత్యవిశ్వాసాన్ని పెంపొందించాలనీ, పంథ విద్రోహ శక్తులను అదుపులో ఉంచాలనీ శ్రీ కావిలాల గోపాలకృష్ణయ్య (ఇండిపెండెంట్) అన్నారు.

ముస్లింలీగ్ ఈనాటికీ ద్విజాతి సిద్ధాంతాన్ని ప్రబోధిస్తున్నదని శ్రీ ఎమ్ రామగోపాలరెడ్డి అన్నారు. పరిహద్దులను రక్షిస్తున్న మన జవాన్లను ఆయన ప్రశంసించారు.

వయుక్త సోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ టి కె ఆర్. శర్మకుమార్ ఒప్పందంలోని కొన్ని అంశాలను విమర్శించారు. పరిహద్దు రక్షణకు మనం పరైనచర్యలు తీసుకోవడం పోవడం వల్లనే పాకిస్తానీ దుండగులు కాశ్మీర్‌లోని లాగలిగారని ఆయన అన్నారు.

విదేశాలకు గూఢచారులుగా పని చేస్తున్న ద్రోహులను అరెస్టుచేయడానికి చర్యలు తీసుకోవాలని శ్రీ బి వి వెంకన్న కోరారు.

దేశ రక్షణ కృషిలో ముస్లిముల మిగతా వర్గాలకి తిరిపోరని శ్రీ కాజా మొయినుద్దీన్ (కాంగ్రెస్) ఉద్ఘాటించారు.

దేశంలోని పంచమాంగదళం విషయంలో జాగ్రత్తగా ఉండాలని శ్రీ జి.వి. కొండయ్య (కాంగ్రెస్) హెచ్చరించారు. దేశం ఎదుర్కొంటున్న ప్రమాదాన్ని గురించి ఇంటింటికితిరిగి ప్రచారం చేయడం అవసరమనీ, దేశ భక్తులు ఇందుకు పూనుకోవాలనీ ఆయన అన్నారు.

పంజాబ్ భాషా రాష్ట్రం ఏర్పాటే ఫతేసింగ్ ఆశయమని వివరణ

జలంధర్, ఆగస్టు 20

సెప్టెంబర్ 10వ తేదీ నుండి సంత్ ఫతేసింగ్ సాగించదలచిన అమరణ నిరాహారదీక్ష దేశంలో తీవ్ర పరిస్థితులకు దారితీయదని ఆకాలీ నాయకులు భావిస్తున్నారు.

కాశ్మీర్‌లో పాకిస్తానీయులు అక్రమంగా ప్రవేశించి అలజడి కలుగజేస్తున్న నేపథ్యంలో సంత్ ఫతేసింగుకు తెలియకపోలేదనీ భాషా ప్రాయుక్తంగా పంజాబ్ రాష్ట్రాన్ని ఏర్పరచటానికి ప్రధాన మంత్రి ప్రస్తుతం బాగ్దాదంలేనే కాలమనీ, తరువాత పంచితులు చక్కబడ్డప్పుడు తతిమ్మా విషయాలు నిర్ణయించవచ్చని వారు అన్నారు.

విద్యా లక్ష్యాలకు పాఠ్య విషయాలకు పొంతన లేదు

ప్రస్తుతవిద్యావ్యవస్థలో ప్రమాణాలపైయూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఉపసంఘం విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (యు ఎన్ ఐ)

విద్యావిషయంలో నిర్దేశించిన లక్ష్యాలకు దేశంలోగల విశ్వవిద్యాలయాలలో పాఠ్యాంశాలకు పొంతనలేకుండా పోతున్నదని విద్యాపరమైన స్థలాలలో పరిస్థితులు వాతావరణం విద్యాబోధనకు అనుకూలంగాలేదని విద్యాసమాజాల విచారణ కమిటీ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కు సమర్పించిన నివేదికలో విమర్శించినది.

మనదేశంలో విశ్వవిద్యాలయాలలో సామాన్య విద్యార్థులస్థాయి విదేశాలలో విశ్వవిద్యాలయాలకు చెందిన సామాన్య విద్యార్థుల స్థాయికంటె ఎంతో తక్కువగా ఉన్నదని ఈ నివేదికలో తెలియజేశారు.

పాంథిక అరికి, రాజకీయరంగంలో ఇటీవల వచ్చిన మార్పుల దృష్ట్యా విశ్వవిద్యాలయాల విధులు నిర్వహణావిధానాన్ని పునఃపరిశీలించాలని దేశాభివృద్ధి ప్రాధాన్యం ఇస్తూ విద్యా విధానాన్ని పునర్వ్యవస్థీకరించాలని ఈ నివేదికలో సూచించారు.

స్వేచ్ఛాయుతమైన సృజనాత్మక విలువలకై విద్యాలయాల్లో నిరంతరం అన్వేషణ కొనసాగాలని ఈ నివేదికలో సూచించారు.

ప్రస్తుత విజ్ఞానాన్ని పరిచయపరచుకొనడం వివరణ చేయడంలో పాటు కేవలం పాఠాలు చెప్పడంగా ఉన్న ప్రస్తుత బోధనా విధానం ఒక కొత్త రూపం సంతరించుకోవాలని, విజ్ఞాన సముపార్జనాశక్తిని జిజ్ఞాసను రేకెత్తించే విధంగా రూపొందాలని విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య సన్నిహిత సంబంధం నెరపగలగాలని కూడా సూచించారు.

విద్యాప్రచారం విస్తృతమై అపరిమితంగా పెరిగిపోవడంవల్ల పరిమితంగా ఉన్న బోధనా సౌకర్యాలు "పలుచబడి" పోయినవనీ, ఉపాధ్యాయులు గ్రంథాలయాలు లేబొరేటరీలు కళాశాలల బోధనా గదులు హాస్టళ్ళు సరిగాలేక ప్రస్తుత విద్యార్థుల సంఖ్యకు తగినంతగా లేకపోవడంవల్ల విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి కృషి సాధ్యంకావడంలేదని ఈ నివేదికలో పేర్కొన్నారు.

న్యూయార్క్ ప్రతి

న్యూయార్క్, ఆగస్టు 20

పౌరారంభధర 29-75

చక్కెర భూముల శిస్తు బిల్లుకు శాసన మండలి ఆమోదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 20

ఆంధ్ర పాంతంలోని చెరకు భూముల శిస్తు రేట్లను తెలంగాణాలోని రేట్లకు సమానం చేయడానికి ఉద్దేశించిన బిల్లును రాష్ట్రశాసన మండలి నేడు ఆమోదించినది.

రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి బిల్లు ప్రతిపాదించారు తెలంగాణా రేట్లను ఆంధ్రకు వర్తింప చేయడం వల్ల యేటా సరి 80 లక్షల రూపాయల ఆదాయం లభిస్తుందని శ్రీ రామచంద్రారెడ్డి తెలియ జేశారు.

శ్రీ బి సదాశివన్ ప్రతిపాదించిన మూడు సవరణలు వీగిపోయినతరువాత బిల్లును ఆమోదించినది.

బిల్లుపై జరిగిన చర్చలో శ్రీ బి సదాశివన్ ఎమ్ జాన్ డీన్ పక్షనాయకులు పాల్గొన్నారు.

పక్ష ఎయిదవ పడటానికి ముందు ఇండియన్ రజిస్ట్రేషన్ చట్టం సవరణ బిల్లును కూడా ఇండియన్ స్టాంప్ సవరణ బిల్లును కూడా ఆమోదించడం జరిగింది.

నాలుగవ ప్రణాళికలో మరో ఆరు వ్యవసాయ పాఠశాలల ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 20

నాలుగవ ప్రణాళికాకాలంలో రాష్ట్రంలో ఆరు వ్యవసాయ పాఠశాలలు నెలకొల్పుతారు.

ప్రస్తుతం రాష్ట్రంలో మూడు వ్యవసాయ పాఠశాలలు ఉన్నాయని ఎమ్మిగనూరు ఘటసాల నూరా పేటలలో ఈ పాఠశాలలు నిర్వహింపబడుతున్నాయని రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ బి లింగారెడ్డి నేడు శాసనసభలో ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేశారు.

రాష్ట్రానికి ఇంతవరకు 81 869 మెట్రిక్ టన్నుల అమోనియం సల్ఫేట్ ఎరువులు సరఫరా చేయబడినవని 1965-66 సంవత్సరంలో ఆరు లక్షల టన్నుల అమోనియం సల్ఫేట్ ఎరువులు సరఫరా చేయాలని రాష్ట్రం కేంద్రాన్ని అభ్యర్థించినదని శ్రీ బి లింగారెడ్డి తెలియజేశారు.

రాష్ట్రాలు కూడా అనుబంధ బడ్జెట్‌లు ప్రవేశపెట్టే సూచన

న్యూఢిల్లీ ఆగస్టు 20 (యు ఎన్ ఐ)

కేంద్ర ప్రభుత్వం చూపిన పద్ధతిలో కొన్ని రాష్ట్రాలుకూడా అనుబంధ బడ్జెట్‌లద్వారా అదనపు పన్నుల ప్రతిపాదనలను ప్రకటించడం సంభవమని ఇక్కడి అభిజ్ఞవర్గాల సూచనలనుబట్టి తెలుస్తున్నది.

అనుబంధ బడ్జెట్‌ను నిన్న పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతాతో కలసి రాష్ట్రాల పర్యటనకు పిలుపు ఉదయం బయలుదేరడంతో ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకున్నది.

నాలుగవ ప్రణాళికకు వనరులను సమకూర్చుకోవడంలో ద్రవ్యోల్బణం పెరుగుదలకు దారితీసే పద్ధతులను అనుసరించరాదని ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఆదేశించిన కారణంగా, ఆదాయాన్ని అభివృద్ధి పరచడానికి, పరిపాలనా వ్యయంలో పూర్తిగా ఆదాపోయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు గైకొనాలని కేంద్రం అభిప్రాయపడుతున్నది.

కొత్త పన్నులు లేదా పన్నుల హెచ్చింపు ద్వారా రాష్ట్రాలు జాలుగవ ప్రణాళికా కాలంలో 1 250కోట్ల రూపాయల ఆదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రణాళికా సంఘం రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియ చేసింది.

శ్రీ కృష్ణమాచారి శ్రీ అశోక్ మెహతా వచ్చే రెండు వారాలలో రాష్ట్ర ప్రభుత్వాలతో పాల్గొనచనున్న చర్చలలో ఈ విషయం ప్రధానంగా ప్రస్తావనకు రాగలదు.

దేశ ఆర్థిక రంగం సుస్థిరతను కాపాడడంలో పూర్తి బాధ్యతను కేంద్రం భరించజాలదని శ్రీ కృష్ణమాచారి నిన్న లోక్ సభలో అనుబంధ బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ చెప్పారు.

సమ్మె నోటీసులను ఉపసంహరించడానికి రేవు కార్మికుల నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (పి. టి. ఐ)

అఖిలభారత రేవు ఓడ కార్మికుల సమాఖ్య ప్రతినిధులునిన్న ఇక్కడ కేంద్ర కార్మిక, రవాణాశాఖల మంత్రులు కలుసుకొని చర్చలుజరిపిన తర్వాత సమ్మె నోటీసులను ఉపసంహరించుకోవాలని తమ అనుబంధ సంఘాలను ఆదేశించడానికి అంగీకరించారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ కొండలపై పబ్లిక్ స్కూల్

తిరుపతి దేవస్థానం గ్రాంటు అవ్వలేదట

హైదరాబాద్, ఆగస్టు 20 (ఎ.ఎన్ ఎస్)

సర్దార్ వల్లభాయ్ పటేల్ కొండలలోని ఇంగ్లీషు మీడియం పబ్లిక్ స్కూలుకు తిరుమల తిరుపతి దేవస్థానం 40 లక్షల రూపాయల గ్రాంటుగా ఇవ్వబోదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి సమాధానంగా చెప్పారు.

స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానం చెబుతూ యీ పాఠశాలను తిరుపతి దేవస్థానమే స్థాపించినదని ముఖ్యమంత్రి చెప్పారు.

ఆర్థిక పరిశీలన మంత్రి శ్రీ ఎం. చెన్నారెడ్డి సలహా మేరకు ఈ ఒప్పందపత్రానికి సమాధానంచెబుతూ చర్చ పారిశ్రామిక సలహా మండలి హైదరాబాద్, సికిందరాబాద్, విజయవాడ, ఏలూరు, కాకినాడ ముఖ్య వ్యాపార కేంద్రాలలోను మార్కెటింగ్ డిపోలను మంజూరు చేసినదని చెప్పారు.

1965-66లో నగరంలో 899 మంది చక్కెర కారులకు 174 వేల రూపాయలను మాత్రమే రుణాల రూపంలో మంజూరు చేయడం జరిగినదని కూడా ఆయన అన్నారు.

నూజివీడులో నీరా నుండి చక్కెర తయారు చేసే యంత్రం పని చేయడం లేదని మంత్రి శ్రీ ఎం ఆర్. అప్పారావు శ్రీ వి. విశ్వేశ్వరరావుకు చెప్పారు.

వియత్నాంపోరాటంలో అమెరికా దళాలకు ఒక పెద్ద విజయం

సైగాన్, ఆగస్టు 20

విజయోత్సాహంతో 4000 మంది అమెరికా మెరిన్ సైనికులు, యుద్ధంలో తప్పించుకు పోయిన వియత్నామ్ గెరిల్లాల కొరకు గత రాత్రి చూలై విమానాశ్రయ పరిసర ప్రదేశాలను గాలించారు. ఈ ప్రాంతంలోనే రెండురోజుల ముందు అమెరికా సైన్యాలు 2 000 మంది గెరిలాలను చుట్టుముట్టి 60 మందిని చంపి, దాదాపు 1000 మందిని గాయపరచారు. వియత్నాంలో అమెరికా సైనికులు ఇదివరకెప్పుడూ ఇంత పెద్ద విజయాన్ని సాధించలేదు.

కాశ్మీర్‌లో ప్రవేశించిన పాకిస్తానీ దుండగుల నిర్మూలనత్వరలోపూర్తి

శ్రీనగర్, ఆగస్టు 20 (యు.ఎన్ ఐ.)

పాకిస్తాన్ నుండి ఇటీవల కాశ్మీర్‌లోనికి ప్రవేశించిన దుండగీడులు ఇప్పుడు చెట్టుకొకరు పుట్టకొకరుగా పారిపోతున్నట్టు ఇక్కడికి చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

అగ్రశ్రేణులకు పాకిస్తాని దుండగీడులకు తిండి కూడా కరువైనదనీ, ఆకలి బాధ భరించలేక రెండు చోట పాకిస్తానీ దుండగులు పౌరులు కాపాట్లర్ల వద్ద ఆహార పదార్థాలను దోచిపోయారు.

గత 24 గంటలలోనూ కాశ్మీర్‌లో ఎక్కడా పాకిస్తాని దుండగులకు మన సైనికులకు మధ్య పెద్ద సంఘర్షణలు జరగలేదు. పాకిస్తానీ దుండగులను తరిమివేయడానికిగాను మరింత శీఘ్రమైన చర్యలను గైకొంటున్నారు పాకిస్తానీ దుండగులు కొత్తగా ప్రవేశించిన మార్గాలు కూడా లేవని అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు. పరిస్థితి తీవ్రంగానే ఉన్నప్పటికి అదుపులో ఉన్నదని ఆయన చెప్పారు.

కొద్దిరోజులలోనే పాకిస్తానీ దుండగులను నిర్మూలించడం సాధ్యం కాగలదని అధికార ప్రతినిధి ఆశాభావం ప్రకటించారు.

కారాములా జిల్లాలో మూడు వైపులా పెట్టు దొరికినవనీ, ఐతే వీటిపై పరదేశపు గుర్తులూ లేవనీ తెలుస్తున్నది.

ప్రవేశ నిరోధ చర్యలు

గత మూడు రోజులనుంచీ పాకిస్తానీ దుండగులు మరికొందరు కాశ్మీర్‌లో ప్రవేశించడానికి చేసిన ప్రయత్నాలను మన దళాలు భగ్నం చేసాయి

పాకిస్తానీ దుండగులు కాశ్మీర్‌లో చొరబడటానికి ప్రయత్నాలను విరమించలేదు ఐతే భారత సైనికులు అప్రమత్తులై ఉండటం వల్ల దుండగుల ఆటలు సాగడం లేదు. గత 24 గంటలలోను అక్కడక్కడ లోనికుకుడాఎదురుతిరిగిన 79 మంది దుండగులను కాల్చి చంపడం జరిగింది.

పెక్కు రంగాలలో యుద్ధ విరమణ రేఖకు అవతలి వైపు నుండి పాకిస్తానీ దళాలు కాల్పులు సాగించారు.

ఇంత వరకు పోరాటం ప్రారంభమైన తర్వాత 800 మంది పాకిస్తానీ దుండగులు పోరాటంలో తుదముట్టడం జరిగింది.

బాగ్దామ ప్రాంతంనుండి దుండగుల తరిమివేత

గత వారం పాకిస్తాని దుండగులు అత్యధిక సంఖ్యలో కనిపించిన బాగ్దామ్ ప్రాంతంలో ఇప్పుడు దుండగుల చాయలుకూడా లేవని ఆప్రాంతంలో పర్యటించిన ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి ప్రకటించారు

"విప్లవ మండలి" విజ్ఞప్తి

కరాచీ ఇండియాపై తమ పోరాటంలో తోడ్పడవలసిందిగా "కాశ్మీర్ విప్లవ మండలి" పేరుతో వ్యవహరిస్తున్న ఒక సంస్థ అమెరికా సోవియట్ యూనియన్ దేశాలకు విజ్ఞప్తి గురించి "వాయిస్ ఆఫ్ కాశ్మీర్" పేరుతో వెలసిన ఒక రేడియో కేంద్రం ప్రసారం చేసింది

సాదిక్ ప్రకటన

న్యూఢిల్లీ పాకిస్తాని దుండగులను ఎదుర్కొనడంలో ప్రజలు సంపూర్ణంగా సహకరిస్తున్నారు. ముఖ్యంగా అనంతనాగ్ కారాములా మొదలైన ముస్లిం ప్రాంతాల ప్రజలు సహకరించడానికి సంసిద్ధత తెలియజేస్తూ ముఖ్యమంత్రి సాదిక్‌కు లేఖలు వ్రాశారు.

చౌరదుకాణంముందు క్యూలో కార్మికుని మృతి

ఇండోర్, ఆగస్టు 20 (పిటిఐ)

ఒక మిలు కార్మికుడు చౌకదుకాణం ముందు క్యూలో నిలబడి అకస్మాత్తుగా కూర్చుపోయి ఇంటికి తీసుకు వెళ్ళిన తర్వాత మరణించిన సంఘటనపై ప్రతిపక్షం తెచ్చిన వాయిదా తీర్మానాన్ని ఆమోదించడానికి అధ్యక్షుడు నిరాకరించడంతో ఇండోర్ మునిసిపల్ కౌన్సిల్ లోగలభా నెలకొనినందువలన సమావేశం మధ్యలో ఆగిపోవలసి వచ్చినది.

60 దిళ్ళ వృద్ధుడైన ఆ కార్మికుడు తెల్లవారు జామునే చౌకదుకాణానికి వెళ్ళాడు రెండు గంటల తర్వాత ఆయన భార్య ఆయనకు ఉపాహారం తీసుకొని వెళ్లగా క్యూలో స్పృహతప్పి పడిపోయి ఉన్నాడు. ఆమె వెంటనే అతడిని ఇంటికి తీసుకు వెళ్ళినది. డాక్టర్ రాకముందే ఆయన ప్రాణాలు పోయినవి.

ఈసంఘటనపై స్థానిక పక్షనాయకుడు శ్రీ జమీందార్ వాయిదా తీర్మానం ప్రతిపాదించలేయారు. కాని అధ్యక్షస్థానంలో ఉన్న డిప్యూటి మేయర్ అనుమతి నిరాకరించారు. దీనితో అల్లరి చెలరేగినది.

కాశ్మీర్‌లోని సమితి సిబ్బంది కుటుంబాలు రావల్పిండికి పయనం

శ్రీనగర్, ఆగస్టు 20

6 మంది విద్యార్థ్యా సమితి పరిశీలకుల కుటుంబాలు ఇక్కడనుండి విమానంలో రావల్పిండికి తరలి పోయాయి.

సామాన్యంగా సంవత్సరానికి 6 నెలలు ఇక్కడ ఉండి అక్టోబర్ నెలలో విద్యార్థ్యా సమితికి చెందిన ఉద్యోగులు వారి కుటుంబాలతో రావల్పిండికి వెళ్లుతారు. ఇప్పటికి 14 మంది వెళ్ళిపోయారు. ఇంకా 45 మంది ఇక్కడే ఉన్నారని తెలుస్తోంది.

పచ్చేపి సెంబర్‌లోగా నగరంలో బస్సుల స్థితి మెరుగుపడే సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 20

నగరంలో ప్రస్తుతం నడుస్తున్న పాత ఆర్. టి. సి. బస్సులను తొలగించి ఈ బస్సుల స్థానంలో కొత్తబస్సులు ప్రవేశపెడుతూ ఉన్నారనీ, అంచెల వారిగా అమలుజరుగుతూ ఉన్న ఈ కార్యక్రమం పూర్తయిన తరువాత ప్రయాణీకుల ఇబ్బంది చాలావరకు తగ్గుతుందనీ బస్సులకొరకు ఎక్కువకాలం వేచియుండవలసిన అవసరంఉండదని రవాణాశాఖా మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నేడు శాసన మండలిలో తెలియ జేశారు

ఈ విషయాన్ని పక్ష దృష్టికితెస్తూ శ్రీ యస్. రామకృష్ణయ్య ప్రవేశపెట్టిన తీర్మానానికి సమాధానమిస్తూ శ్రీ బి వి గురుమూర్తి పై విధంగా తెలియజేశారు.

ప్రస్తుతం ఆర్ టి.సి వారువనగరంలో నిర్వహిస్తున్న బస్సుల సంఖ్య చాలినంతగా లేనందున 7వ నెంబరు రూటులోనూ ముఖ్యంగా 8వ నెంబరు రూటు ప్రయాణీకులకు ఎంతో ఇబ్బంది కల్గుతున్నదనీ శ్రీ రామకృష్ణయ్య ఈతీర్మానంలో పేర్కొన్నారు

నగరం వివిధ రూట్లలో 275బస్సులు నడుస్తూ ఉన్నవనీ ఈ బస్సులలో 186 పాత బస్సులను తొలగించి కొత్త బస్సులు ప్రవేశ పెట్టారనీ ఈ సంవత్సరాంతంలోగా మిగతా 189 పాతబస్సులనుకూడా తొలగించి కొత్త బస్సులను ప్రవేశ పెట్టడం జరుగుతుందనీ రవాణా శాఖామంత్రి శ్రీ బి వి గురుమూర్తి తెలియ జేశారు.

ఈ విధంగా ఈ సమస్య చాలావరకు పరిష్కారమవుతుందని తాను ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు

కొత్త బస్సులు ఎక్కువసార్లు తెడి పోవనీ, ఎక్కువ వేగంగా పోగలవు కాబట్టి ఎక్కువసార్లు ప్రయాణానికి వీలు కల్గుతుందని శ్రీ గురుమూర్తి అన్నారు.

అసెంబ్లీ రిజిస్టరులో అజ్ఞాత వాసంలో ఉన్న సభ్యుని సంతకం

హైదరాబాద్, ఆగస్టు 20 (యు ఎన్ ఐ)

శాసనసభ్యుల హోదాలు రిజిస్టరులో అజ్ఞాతవాసంలో ఉన్న అతివాద కమ్యూనిస్టునాయకుడు శ్రీ వజ్రవేలు చెట్టి తప్పున ఎవరో వ్యక్తి సంతకం చేశాడని తెలుస్తున్నది

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ రాజగోపాలనాయుడు అసెంబ్లీలో నేడు ఈ విషయం వెల్లడించారు

ఫలానా తేదీన ఫలానా వైనుకు అసెంబ్లీకి వచ్చి శాసన సభ్యుల రిజిస్టరులో సంతకం చేయగలనని శ్రీ వజ్రవేలుచెట్టి పోలీసులకు తెలియజేశాడనీ ఈ విషయంలో పోలీసులు ఏమిచర్యలు గైకొనదలచినారని శ్రీ రాజగోపాల నాయుడు ప్రశ్నించారు

ఈ విషయంలో ఏమిచర్యతీసుకోవలసి ది నిర్ణయించవలసినది పోలీసు వారేనని అయితే వజ్రవేలుచెట్టి పేరున ఎవరో ఒక అజ్ఞాతవ్యక్తి సంతకం చేశాడని కార్య నిర్వాహకులు చెయ్యగా తెలిసినదనీ, రాజగోపాలనాయుడు ప్రశ్నకు సమాధానమిస్తూ స్పీకర్ శ్రీ బి వి. సుబ్బారెడ్డి తెలియజేశారు.

పంచాంగం

శనివారం, ఆగస్టు 21

వ్యయ సౌమ్య శ్రీ చాంద్రమాన విశ్వావసు నామ సంవత్సర శ్రావణకృష్ణ నవమి మధ్యాహ్నం గం. 2-30 నిం॥ వరకు తదుపరి దశమి రోహిణి సాయంత్రం గం. 4-00 నిం॥ వరకు తర్వాత మృగశిర, వర్జ్యం రాత్రి గం. 9-20 నిం॥ నుండి గం. 10-51 నిం॥ వరకు.

ఉదయము వీరోత్సాహ ప్రయత్నములకు శుభము కాదు. ఉద్యోగ ప్రయత్నములూ, స్పెక్యులేషన్ బంధుమిత్రుల నుండి సహాయ సేవ శుభ ఫలితములు నియలేక పోవచ్చును.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారసంబంధ విషయములకూ, స్పెక్యులేషన్‌కూ, ఉద్యోగప్రయత్నములకు, బంధుమిత్రులనుండి సహాయ సేవకు అనుకూలము.

వ్యాపార రంగము:-బంగారము వ్రస్తి అరవవారి ధర హెచ్చును. వండి మా నెలు, నూనె గింజలు స్టాకులు పేర్చు యితాతశముగా నుండును.

ఆంధ్రభూమి

శనివారం, 21 ఆగస్టు '65

పన్నుల పెరుగుదలలో అంతులేని అభివృద్ధి

ఆకస్మాత్తుగా పార్లమెంటరీ బడ్జెట్ నొకటి ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కె. పార్లమెంటు సభ్యులకేకాక దేశానికి సైతం ఆశ్చర్యాన్ని కలిగించారు. అనుకోని ఉప్పెన యిదివడుస్తున్న ఆర్థిక సంవత్సరానికి అదనంగా నూరుకోట్ల ఆదాయాన్ని కేంద్రానికి సమకూర్చిపెట్టే కొత్త పన్నులను తక్షణం అమలులోకి వచ్చేటట్లు విధించారు. ప్రతిపక్షాల వారి అభ్యంతరాన్ని, విమర్శలను తోసివేశారు వాలుగవ ప్రణాళిక పెట్టుబడుల అవసరం రీత్యా యీ చర్య తప్పదన్నారు. అదనపు భారం సామాన్య ప్రజలపైన పడదని అభయమిచ్చారు లోటు బడ్జెటును అమలు పరచడం అవాంఛనీయం కాబట్టి, అదనపు పన్నులు విధించడం తప్పదని ఆయన వాదం.

కష్టించి పని చేసేవారు, వేతనాలపై జీవించేవారు, మొదలైన బక్క వర్గాల వారు అన్ని విధాలా నలిగిపోయి దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. ఎవరికోసం ప్రణాళికలు ఉద్దేశించబడాయో వారి దుస్థితి తగ్గలేదు సరికదా ఎక్కువవుతున్నది.

ప్రణాళిక అనే దేవతకు నైవేద్యపు ఖర్చులు భరించవలసింది సామాన్యులు. ఆ దేవత ప్రసాదించే వరాలను అడ్డుపడి తీసుకుని పోయింగా అనుభవిస్తున్నది పెత్తందారులు, ధనికవర్గాలు. అదీస్థితి.

మూడు ప్రణాళికల తర్వాతకూడా దేశంలో తిండిగింజలకు తీవ్రమైన కరువు. అది నానాటికీ ఎక్కువవుతున్నదిగాని తగ్గడం లేదు. విదేశమారక ద్రవ్యపు నిలువలు ఖర్చయిపోయాయి; ఎగుమతులు పెరగడంలేదు. ద్రవ్యోల్బణం హెచ్చింది. ద్రవ్య, ఆర్థిక రంగాలలో అయోమయం ఏర్పడింది. ప్రభుత్వపు రుణభారం పెరిగిపోతున్నది.

ఆర్థిక రంగంలో అవారోగ్యం ఎక్కువవుతున్నకొద్దీ కేంద్ర ప్రభుత్వం పన్నులు ఎక్కువ చేసుకుంటూ పోతున్నది. పన్నులు ఎక్కువైన కొద్దీ ధరలు పెరుగుతాయి వేతనాలు ఎక్కువ చేయాలనే ఒత్తిడి ఎక్కువవుతుంది దిగజారుడు స్థితిని అభివృద్ధిగా భావించాలని ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది!

40 శాతం పెంచారు అందువల్ల పారిశ్రామికోత్పత్తి ఖర్చులు పెరుగుతాయి. అదనపు ఖర్చును భరించడానికి పారిశ్రామిక యజమానికి అవసరమేముంది? తయారైన వస్తువుల ధరను పెంచేస్తే సరిపోతుందికదా! వినియోగదారుడు కిక్కురుమనకండా యిచ్చుకుంటాడు.

యంత్రాలు, పారిశ్రామిక పరికరాలు. దిగుమతి అయే వినియోగవస్తువులు. ఉక్కు లోహాలు - అన్నింటిపైనా కస్టమ్స్ సుంకాలను బ్రహ్మాండంగా పెంచివేశారు టి.టి.కె. గారి నిశిత మేధాశక్తి, అరిక శాస్త్ర పాండిత్యం, పదేపదే ఆయన పైకి వల్లించే పోపలిస్టుసూత్రాలు-వాటిని తలుచుకుని మురిసిపోవడంవల్ల ప్రజాసామాన్యపు ఆర్థిక బాధలు తగ్గవు. కేంద్ర ప్రభుత్వపు ద్రవ్య, ఆర్థిక విధానాలు. ప్రణాళిక పద్ధతులు ఏతీరుగా ఉన్నాయనేది ముఖ్యాంశం.

వాటిని తలుచుకుంటే దిగులుతప్ప ఉత్సాహం రాదు. ప్రజలను యీవిధంగా ఆర్థికంగా నలిపివేయడం దేనికి? — అంటే ప్రణాళికల పెట్టుబడికోసమని జవాబు ఎవరిని ఉద్ధరించడంకోసం ఆ ప్రణాళికలు? ఇప్పటికి మూడు ప్రణాళికలు దాదాపు ముగిశాయి. వేలకోట్లరూపాయలు ఘనంగా ఖర్చు పెట్టారుగాని ఫలితమేమిటి? ధనికులు యింకా యింకా కుబేరులైనారు; సామాన్య, మధ్యతరగతివాళ్లు కుచేలులైనారు రాజకీయ నాయకులు, పెత్తందార్లు. దళారీలు, పరిశ్రమల యజమానులు, కంట్రాక్టర్లు బ్లాక్ మార్కెట్ వర్తకులు, లంచగొండి అధికారులు-అందరూ సుఖాయాసంగా పుష్టి చెందారు.

సామాన్య, మధ్యతరగతి ప్రజల భారం ఎక్కువ కాదని ఎంతగా నచ్చచెప్పడానికి ప్రయత్నించినప్పటికీ, వాదనలకన్న ప్రామాణికమైనది అనుభవం. తమ అనుభవం ఏమిటో టి. టి. కె. కన్న ప్రజలకు బాగా తెలుసు. ఎంతయు కియుక్తంగా పన్నులు విధించినా, చివరకు వాటి భారాన్ని మోయవలసింది ప్రజలు. పారిశ్రామికులు, ఉత్పత్తిదారులు, వర్తక వాణిజ్య సంఘాలు పన్నుల భారాన్ని తామే స్వీకరించి ప్రజలను విడిచిపెట్టారు. ఆ భారాన్ని ప్రజల మీదకు నేర్పుగా నెట్టివేయడమెలాగో వారికి క్షుణ్ణంగా తెలుసు. అదొక సంక్లిష్టమైన కళ; అందులో వాళ్లు నేర్పరులు. ప్రజలదాకా ఆ భారం రాకండా అర్థికమంత్రి ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా. ఆచరణలో అవన్నీ నిష్ప్రయోజనమవుతాయి. చివరకు పీడింపబడేది సామాన్య ప్రజలు. ఈ పంగతి టి. టి. కె. గారికి తెలుసు. భరించడంతప్ప ప్రజలకు గత్యంతరంలేదు కనుక, ఎంత భారంవేసినా ఫరవాలేదని టి.టి.కె. ధీమా.

సామాన్యుడిపై భారం ఎందుకు పడదు? కొత్త సుంకాలను సూక్ష్మంగా పరిశీలిస్తే మూలిగే నక్కపై తాటిపళ్ళ వర్షం పడనున్నదని స్పష్టంగా విశదమవుతుంది దిగుమతి యంత్రాలపై కస్టమ్స్ సుంకం అదనంగా

రాజకీయ పర్యావలోకనం

తండులాల కొరత : రేషనింగు సమస్య

ఏ దేశంలో నయినా-ఏ వస్తువులయినా రేషనింగ్ పెట్టవలసిన పరిస్థితి కలిగిందంటే ఆ వస్తువు చాలినంత లేదని అర్థం. ఈ నిర్వచనం కొన్ని నియంత్రణలకు అన్వయించదు. ఉత్పత్తి సాధనములన్నీ ప్రభుత్వ ఆస్తిగా మారిన దేశంలో ఉత్పత్తి అయేసరకు నిర్వహణం ప్రభుత్వం చేస్తుంది. కావున ఒక రకంగా అది శాశ్వత కంట్రోలు శాశ్వత రేషనింగు కావచ్చును ఆహార కొరత భారతదేశానికి కొత్తకాదు ధాన్యమానంవత్సరం కరువు నుండి బెంగాలు రాయలసీమ బీహారు కరువులను ఈ దేశం అనుభవించింది కానిస్వాతంత్ర్యం వచ్చిరెండు దశాబ్దములు నిండనున్న సందర్భంలో ఆహారధాన్యాలకొరత రాయిలా తీర్చలేకుంటే ఏమి చేసినట్టు? అనలేవ్వడియినా యీ సమస్యతీరుతుందా అనేమౌలిక విషయాన్నుండి-చట్టపరిమిత రేషనింగు దేశమంతా అమలుజరిపి ఆహారసమస్య సమసిపోతుందా అనేవిధిన్న అభిప్రాయములు వినిపిస్తున్నాయి.

గత ప్రణాళికల కాలమును పరిశీలిస్తే ఆహారధాన్యముల సాగుక్రింద నున్నభూమి దాదాపు రెండు వంతులు పెరిగింది అలాగే ఆహారధాన్యాల ఉత్పత్తి ఇంత తక్కువకాలంలో అధికంగా పెరిగిందని ఒప్పుకోవడం తప్పదు. అన్నిరకాల ఆహారధాన్యములు కలిపి భారతదేశంలో 1948-49 కి 4 కోటా 99 వేల టన్నులుంటే 1963 కి 7 కోట్లా 20 లక్షల 88 వేల టన్నుల ఉత్పత్తి పెరిగింది గత పాలు వంటను పోలిస్తే ఇంకా ఎక్కువవుంది

ఇది చిన్న అభివృద్ధి ఏమిగాదు ఐదు వందల సంవత్సరాలు ముస్లిమ్ చక్రవర్తుల క్రింద వున్న భారతదేశం సాధించిన ఉత్పత్తి అంతకు రెండంతలు ఇంత తక్కువ కాలంలో సాధించడం గొప్పవిషయం. కాని ఆహారకొరత పరిష్కారం కాలేదు. ఏవోకొన్ని ప్రాంతాలలో కొన్ని సైర్లు తప్ప అంచనాల ప్రకారం వంట పెరగలేదు. పాగు విస్తీర్ణతకంటే పెరుగుదల అధికంగా కనిపిస్తుంది ఈ లోపమునకు కారణములు ఇచట అనవసరం ఎట్లయితేనేం పెరుగుతున్న జనాభా-పెరిగిన ధాన్యాదులు పోల్చిచూస్తే బదవ వంతుకు ఆహారం లేదు. మొత్తం మీద యీ లోటు మన లెక్కల ప్రకారం 60 శాతం టన్నుల వరకూ వుందంటున్నారు. కాని యీ మేరకు అమెరికా-తదితర దేశాల నుండి దిగుమతి చేస్తున్నప్పుడు కొరత ఎచ్చటనుండి వస్తున్నట్లు? అనే ప్రశ్నవస్తుంది. కాలినంత ధాన్యం ఉండీ నక్రమంగా. పథకాలలో అందలేదంటే రవాణా పద్ధతుపాయములలోపం, సరాల విలువలు చెయ్యవలసినవి నిలవలను సరవరా చేయడంలోపం, ఈ కారణములవలన ఉత్పన్నమయ్యే ధరల పడిదుడుకు పరిస్థితులను వినియోగించుకుని, వరకలమదారి సంపాదించ వేగిరాభిలాషులను అణచడం వగైరా పరిస్థితులనుండి ఆహారధాన్యములకొరత ఏర్పడుతుంది. ఇట్టి అంతర పరిస్థితి రేషనింగుకు దారితీస్తుంది రేషనింగుకుని కారణములయి దారితీశాయో రేషనింగుతో అంతర్థానమవుతాయా లేక మరింత చిక్కులకు కారణమవుతుందా అనే విషయంప్రధానమయింది రెండవయుద్ధాలానంతర్యాత రేషనింగును అనుభవించిన దేశాలు రేషనింగు రద్దయిన తర్వాతి పడదనిపిట్లు భావించారు. రేషనింగు రోజులలో అవినీతికలు, భారతదేశంలో కళలే పోయాయి. కాని ఇది అల్పసంతోషమయింది రేషనింగు కంట్రోళ్లు రద్దయినప్పుడు-ధరలు తగ్గడం సరికాక స్వేచ్ఛగా దొరకడం ఊరు భంగురమై తిరిగి ధరలు పెరుగుడు, సరకుల కొరవు మిళితమై పెరిగాయి కావున తిరిగి రేషనింగు అనే వాదమునకు బలం దొరుకుతుంది.

దీనిని బట్టి మనకు అర్థమయ్యేది ఏమిటి? ఆహారధాన్యాల మార్కెటు స్వేచ్ఛ నుండే నేటి పరిస్థితి తలయెత్తింది కావున దీనిని సర్దుబాటు చెయ్యక తప్పదు. చేసేది ఎలాగూ చెస్తున్నామని టోటలు రేషనింగు అనుకు జరిపితే ఫలితం ఏమిటి? అనేది కూడా విస్మరించితే. ఇది పరిష్కారం కాకపోగా కొత్త చిక్కులను ఉత్పన్నం చేయవచ్చు

పూర్తి రేషనింగ్ అంటే అర్థం పూర్తి ప్రొక్యూర్‌మెంటు వ్యవసాయంమీద ప్రతి కి 10 కి 70 వంతుల పన్ను సేకరణ నుండి వారి నియోగమునకు రేషనింగ్ లెక్క ప్రకారం పదలి మిగిలినది ప్రొక్యూరు చెయ్యాలి చేసిన దానిని కొంత ప్రాంతములకు పరవరా చెయ్యాలి. ఈ పని లో ఇప్పుడు పైపేటు వ్యక్తులు పది లక్షల మంది ఉన్నారని అంచనా ఇంకా ఎక్కువ వుండవచ్చు కూడాను యీ పని ప్రభుత్వం చెయ్యాలంటే లక్షలాది ఉద్యోగులు చెయ్యవలసొస్తుంది ఇదంతా కాపవ బద్ధంగా జరుగుతుంది కావున వంటలెక్కలు మిగులు లెక్కలు ఉద్యోగులపై ఆధార పడతాయి ఇట్టి పరిస్థితి పీడనకు లంచగొండితనం పెగిపోతుంది పెద్ద ఎత్తునే కాలియ రగ్యారంటి ఏమిటి? ఇట్టి క్రమంలో మిగులు ప్రాంతములు తరుగు ప్రాంతములు కావచే గ్యారంటి ఏమిటి? ఇంతచెసి సేకరించిన ధాన్యం పావుల ద్వారా పరవరా చెయ్యాలంటే కార్డుల పద్ధతి ప్రవేశపెట్టక తప్పదు కార్డుల ఉత్పన్నం జరిగి అధికారులే చెయ్యాలి కనుక జాతీయ కార్డులు అధికమయ్యాయ సేవిసయం విన్నకాలాత ఇందులో దేశవ్యాప్తంగా కుంభకోణం జరగదనే గ్యారంటి ఏమిటి? సరఫరాకు రవాణా సదుపాయాలు స్టోరేజివసతులు చూచుకోవాలికదా. ఇందులో సహజంగా పంపిణీచే తరుగుకాకపోగా చూపించి తరుగు వుండదనే గ్యారంటీ ఏమిటి?

జి. సి. కొండయ్య

ఎం. ఎల్. ఏ.

ఇలా జరిగి ప్రజలకందించేటప్పటికి వారి కందినదిదాదాపుతుందా? ఎంతమందికి ఎన్ని పావులని పెట్టాలి? అక్కడ ఎంత జనం వరుసలలో నిలవాలి? రవాణాలో లోపం, తరుగుకగిలి, ఇంకేలోపంజరిగినా రోజూ పావుపై ఆధారపడే చిల్లరజనం ఏమవుతుంది? కొనేవాడు, అమ్మేవాడు సొంతదారులుకారు కావునక లిపరికును అరికట్టగలరా? ఇట్టిసమస్యలెన్నో తలఎత్తుతాయి ఈసమస్యకయేఖర్చు పాలకు ఒకమనిషికి రెండున్నర రూపాయలు అవుతుందని కేంద్రప్రభుత్వ లెక్క. ఈ ఖర్చులో తరుగు దగా రాదు, ఇంత వ్యయంతో ఇది పక్రమంగా జరగనప్పుడే

రామాపురానికి పోస్టాఫీసు అవసరం

అయ్యా!

మా రామాపురం గ్రామములో మూడువేల జనాభా ఉన్నది. చుట్టుపక్కల గ్రామాలకు కూడలి అయివా ఇంతవరకు ఇచ్చట పోస్టాఫీసు లేదు. రెండుసార్లు జనరల్ పోస్టాఫీసు అధికారులకు, మా గ్రామంలో పోస్టాఫీసు అవశ్యకతను గురించి వినతి పత్రాలు కూడా పంపించాము కాలుగు సంవత్సరాలే గడచినా జవాబు రాలేదు. ప్రస్తుతము మా గ్రామానికి రెండుమైళ్ళ దూరానఉన్న ఎన్నారం గ్రామంనుండి బట్వాడా జరుగుతుంది. మా మూలు కార్డులు ఇతర ప్రాంతాలనుంచి వచ్చే ఉత్తరాలు కనీసం పదహేను రోజులు ఆలస్యంగా వస్తాయి మనియార్డర్లు కూడాఎంతో ఆలస్యంగా అందుతున్నాయి దినపత్రికలుకూడా మూడురోజులు ఆలస్యంగా వస్తున్నాయి. మా గ్రామ ప్రజలు బాధకు గురిఅవుతున్నారు

మూడు వేల జనాభాకల్గిన మా గ్రామంలో పోస్టాఫీసును స్థాపించక అయిదువందల జనాభా కూడా లేని ఎన్నారంలో పోస్టాఫీసును ఎందుకు పెట్టారో, అంతార్థం మేమిటో తెలియడం లేదు.

దయచేసి అధికారులు మా గ్రామ ప్రజల ఇబ్బందులను కారుణ్యదృష్టితో గమనించి మా గ్రామంలో త్వరలో పోస్టాఫీసును స్థాపించవలసిందిగా, మాన్యయైన మీకు కోరికలను నెరవేర్చవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

సిద్దయ్య

రామాపూర్

గ్రామ పంచాయితీ అధ్యక్షుడు

* * *

ఇల్లందకుంట గ్రామానికి రోడ్డు నిర్మాణం

అయ్యా!

మా ఇల్లందకుంట గ్రామము ఒక పవిత్ర పుణ్యస్థలము ఇచ్చట శ్రీరాముల వారి దేవాలయము కలదు ప్రతిసంవత్సరం శుద్ధ నవమి మొదలు 10 రోజులు స్వామి వారి ఉత్సవములు జరుగును ఆ వేడుకలు చూడ దాదాపు 30 వేల మంది ప్రజలు వచ్చెదరు. ప్రభుత్వము వారు ప్రతి సంవత్సరము దాదాపు 15 వేలరూపాయలు ఆదాయముండును. కాని ఇది వల్లెటూరు, ఇచ్చట ప్రజలు కళ్యాణపని పనులుకొరకు, విద్యార్థులు పై తరగతి చదువులకు నమీప ములోనున్న జమ్మికుంట బస్తీకి పోయేదరు. ఈ రెండు గ్రామములమధ్య రోడ్డు లేదు రేగడికల వర్షములకు బురదగా తయారగుచున్నది. సైకిలు కూడా పోవుటలేదు ఇతి ప్రయాణాలో బంధు ప్రయాణం సాగుచున్నవి ప్రజలు ఆ బురదలో చిక్కి నడువలేక చాలా అవస్థ పడుచున్నారు ఈ రెండు గ్రామముల కపురోడ్డు ఇదివరకే మంజూరాయి పది. ప్రభుత్వాధికారులు రోడ్డునిర్మాణ కార్యక్రమమును వెంటనే ప్రారంభించవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

పి. ఆనందం

ఇల్లందకుంట

* * *

సమితుల నుండి ఉపాధ్యాయుల బదిలీ

అయ్యా!

జిల్లా పరిషత్ ఉపాధ్యాయులను ఆయా సమితులలోనే వుంచాలా లేక ఇతర సమితులకుకూడా బదిలీచేయాలా అనే అంశంపై గత వేల 14 17 తేదీలలో హైదరాబాద్ గాంధీభవన్‌లో జరిగిన జిల్లా పరిషత్ అధ్యక్షుల సమావేశంలో పరిశీలించారు.

ఉపాధ్యాయులు రాజకీయాలలో పాల్గొనడానికి అవకాశం లేకుండా వారిని వేరేసమితులకు బదిలీ చేయాలని కొందరు సమితిఉపాధ్యాయులు సూచించారు

మరికొంతమంది ఆలోచించిన పక్షంలో ఉపాధ్యాయులను ఈవిధంగా వేరుసమితులకు బదిలీచేయడంవల్ల వారికి రాజకీయాలలో పాల్గొనడానికి ఎక్కువగా ప్రోత్సహించడమే అగాలదు. అధికధరలకు తట్టుకోలేక ఆకలే సతమతమయ్యే పేద ఉపాధ్యాయులను వేరుసమితులకు బదిలీచేయడం వల్ల వారు గురికావలసి వచ్చే ఇబ్బందులనుకూడా సమితి అధ్యక్షులు దృష్టిలో ఉంచుకోవాలి

సమితిలో ఉండే ఉపాధ్యాయులను అసమితిలోనే ఉంచాలని వారికి ఇతోధిక సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

వి. సాంబశివరావు

గుండేడు సర్పంచ్

తెలుగులో ఆరు సర్వోదయ గ్రంథాల ప్రచురణకు నిర్ణయం

హైదరాబాదు, ఆగస్టు 20

ఈ మధ్యనే గాంధీభవనం, హైదరాబాదులో సర్వోదయ ప్రచురణ శాఖ ప్రముఖుల సమావేశం జరిగింది అఖిల భారత సర్వోదయ ప్రచురణ సమితి అధ్యక్షులు శ్రీ సిద్ధరాజ్ ఢడ్డా, అఖిల భారత సర్వసేవా సంఘ కార్యదర్శి శ్రీ రాధాకృష్ణ శ్రీ ప్రభాకర్, శ్రీ డాక్టర్ వెంపటి సూర్యనారాయణ విరిది చంద్ చౌధరి వేమూరి రాధాకృష్ణమూర్తి శ్రీ కిషోరీలాల్ కపాడియా, వేమూరి రాధాకృష్ణమూర్తి డాక్టర్ వెంపటి సూర్యనారాయణ కె. పి. ఎస్. అప్పారావు గారు జస్టిస్ సుబ్బారావు ప్రభృతులతో సాహిత్య కార్యక్రమ సమితిని ఏర్పాటు చేశారు అక్టోబరు మాసం నాటికి మహాత్మాగాంధీ రచించిన "నిత్య చింతనము" వినోబా రచించిన "అహింసా పథం" "సంతతసంయమంకోర్కలు" దేశపాండే రచించిన "లింగ్ లింగ్" సతీష్ కుమార్ రచించిన "శాలినదకన ప్రపంచ యాత్ర." జయప్రకాశ్ రచించిన "పంచాయతి రాజ్యం" ఈ ఆరు గ్రంథాలు ప్రచురించాలని నిర్ణయించారు

ఊరూరా స్వాతంత్ర్య దినోత్సవాలు

కోటపల్లి

చెన్నూరు తాలూకాలోని కోటపల్లి గ్రామంలో పంచాయత్ ఆఫీసులో పతాకోత్సవం జరిగిన పిమ్మట యువజనులు అధికారులు గ్రామపు మురుగు కాలువలను శుభ్రపరచారు.

మధ్యాహ్నం రాలుగు గంటలకు "వజన మందిరాలో" ప్రారంభోత్సవం జరిగిన సందర్భంలో శ్రీ పాండయ్య ప్రసంగించారు రాత్రి మాధ్యమిక పాఠశాల విద్యార్థులు "త్రివర్ణ కంకణం" నాటిక ప్రదర్శించారు

పోలోకపురం

భూలోకపురం: విశ్వభారతి యువజన సంఘం మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ శంకరయ్య జాతీయ పతాకావిష్కరణ గావించారు.

తరువాత సంఘ ఎన్నికలు జరిగి ఈ క్రింది వారు ఎన్నికైనారు.

ఆర్. ముత్యాలు అధ్యక్షులు కె. లింగం కార్యదర్శి. పి. వెంకటేశ్. గంగాలయాధికారి కె. జంగం కోశాధికారి పి. ఎల్. రాజశేఖర్ ప్రోగ్రామ్ ఇన్‌ఛార్జి

చిట్యాల

పాఠశాల ఆవరణలో శ్రీ జవార్థన రావు పతాకం ఎగురవేశారు. శ్రీ పి. వెంకటరాములు, వెంకటరెడ్డి. బి. కృష్ణారెడ్డి బి. గోపాల్ రెడ్డి, శ్రీ ఎ. జవార్థన్ రావు ప్రసంగించారు.

పాఠశాల విద్యార్థులందరికీ గూడ మిఠాయి పంచిపెట్టారు. గ్రామస్థులందరికీ తేనీటివిందు చేశారు.

ఆటపోటీలలో గెలుపొందినవిద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. రాములు సమర్పణతో సభ ముగిసినది.

నిజామాబాద్

స్వాతంత్ర్య దినోత్సవ వందనమును నిజామాబాదు జిల్లా ప్రభుత్వమాధ్యమిక పాఠశాలయందు ఉదయం ప్రభాతఫేరి జరిగింది జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మధ్యాహ్నము రెండు గంటలకు ఆటలపోటీలు వ్యాసరచన పోటీలు, సంగీతపోటీలు నిర్వహించారు విజేతలుకు మిఠాయి పంచినారు. సాయంత్రం 4 గంటలకు సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహింపబడెను.

అనంతరము ఆయా పోటీలయందు విజేతలైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులకు శ్రీ బి. వారాయణరావు బహుమతి ప్రధానము గావించారు,

నెల్లుట

ఉదయము 8 గంటలకు జూనియర్ బేసిక్ పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రభాతఫేరి జరిపినారు. శ్రీ చిట్ల లక్ష్మారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు బాలురకు మిఠాయి పంచబడినది.

అనంతరము శ్రీ కె. సత్యయ్య అధ్యక్షతన సమావేశము జరిగినది. జనగామ పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ బి. వారాయణరెడ్డి బి.డి.ఓ. విద్యా విస్తరణ అధికారి శ్రీ వి. కొమరయ్య పంచాయితి విస్తరణ అధికారి శ్రీ జె. జనార్దనరెడ్డి వ్యవసాయ అధికారి శ్రీ కె. సత్యపాల్ రెడ్డి ఆరోగ్య విస్తరణ అధికారి, మేనేజరు ఎన్-ఇ-ఎ శ్రీ వెంకటరెడ్డి పలువురు గ్రామ ప్రముఖులు తమ బలిపాల్గొన్నారు ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ శివరావు శ్రీ ఎ. కొమరయ్య పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ జి. వారాయణరెడ్డి శ్రీ కె. సత్యయ్య ఉపన్యసించిరి

ఈ సందర్భంలో జరిగిన సహపంక్తి భోజనములో జాతి భేదము లేకుండా అందరు పాల్గొనిరి.

సాయంత్రం సమావేశమునకు శ్రీ కె. సత్యయ్య అధ్యక్షత వహించి బహుమతుల ప్రదానము గావించిరి.

రఘునాథపల్లి

ఉదయం మాధ్యమిక పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకను ఎగురవేసిరి ఆ తరువాత జరిగిన ఊరేగింపులో గ్రామ ప్రముఖులు విద్యార్థులు అధికారులు అధికారులు పాల్గొన్నారు స్టేషన్ బస్తీ బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జండా ఎగుర వేసిరి పాఠశాల ఆవరణలో జరిగిన బహిరంగసభకు గ్రామ సర్పంచ్ అధ్యక్షత వహించిరి

స్థానిక రెవిన్యూ గిర్దావర్ ఆటల పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు

స్థానిక భారీ సహకార సంఘం కార్యాలయముపై సంఘాధ్యక్షులు శ్రీ రంగాచార్యుల పతాకావిష్కరణ గావించిరి.

సాయంత్రము 5 గంటలకు జనగామ పంచాయతిసమితి అధ్యక్షులు శ్రీయుత జి. వారాయణరెడ్డి భారీ సహకార సంఘం కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో సాయంత్రం జరిగిన బహిరంగ సభకు కోఆపరేటివ్ సర్కిలిస్టార్ శ్రీ వరం అధ్యక్షత వహించారు.

సంఘ కార్యదర్శి నివేదిక చదివి వినిపించిరి

అనంతరము సంఘ కార్యదర్శి ప్రసంగాలతో సమావేశము ముగించి అల్పాహార విందు కావించబడినది.

బాలానగర్

బాలానగర్ సిమెంటెక్ ప్రధ్యు కార్యాలయములు ఎ అజీజ్‌ఖాన్ త్రివర్ణ పతాకమును ఎగురవేశారు. శ్రీయుతులు వి. డి. మల్లేశము, కె. వారాయణస్వామి, డి. వరదరాజారావు సి. యస్. మోతిరావు ఉపన్యసించారు విద్యార్థుల "దేశ రక్షణ" అనే నాటికను ప్రదర్శించారు.

మంథాల

ప్రభాతఫేరి అనంతరము పాఠశాల ఆవరణలో శ్రీ బి. పి. దివాకర్ రెడ్డి ప్రధాన ఉపాధ్యాయులు జాతీయ పతాకావిష్కరణ చేశారు సాయంత్రం బహిరంగసభకు శ్రీ సాంబశివ్ వా రెడ్డి అధ్యక్షతన వహించిరి సహోపాధ్యాయుడు కే. నరసింహారెడ్డి స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను గురించి ఉపన్యసించారు పలువురు ప్రముఖులు ఈ సభలో పాల్గొన్నారు.

పటన్ చెరువు

ఉదయము జరిగిన ప్రభాతఫేరిలో జెండాకు అధికారులు. పెద్దకాలి అధికారులు ఇతర ప్రభుత్వ ఉద్యోగాధికారులు గ్రామస్థులు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పంచాయతి కార్యాలయముపద్ద గ్రామ పంచాయతి అధ్యక్షులుగు శ్రీ పి. నరసింహారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు తర్వాత అన్ని పాఠశాలలయందును కార్యాలయములయందును పతాకావిష్కరణలు గావించిరి.

కేంద్ర ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నము 12 గంటలనుండి 4 గంటల వరకు బాలురకు ఆటపోటీలు జరిగినవి

సాయంత్రం 6 గంటలకు ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ శ్రీ పి. నరసింహారెడ్డి బహుమతులు ప్రదానం చేశారు ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. రాములు సమర్పణతో సభ ముగిసినది.

నిజామాబాద్

స్వాతంత్ర్య దినోత్సవ వందనమును నిజామాబాదు జిల్లా ప్రభుత్వమాధ్యమిక పాఠశాలయందు ఉదయం ప్రభాతఫేరి జరిగింది జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మధ్యాహ్నము రెండు గంటలకు ఆటలపోటీలు వ్యాసరచన పోటీలు, సంగీతపోటీలు నిర్వహించారు విజేతలుకు మిఠాయి పంచినారు. సాయంత్రం 6 గంటలకు సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహింపబడెను.

అనంతరము ఆయా పోటీలయందు విజేతలైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులకు శ్రీ బి. వారాయణరావు బహుమతి ప్రధానము గావించారు,

నెల్లుట

ఉదయము 8 గంటలకు జూనియర్ బేసిక్ పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రభాతఫేరి జరిపినారు. శ్రీ చిట్ల లక్ష్మారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు బాలురకు మిఠాయి పంచబడినది.

అనంతరము శ్రీ కె. సత్యయ్య అధ్యక్షతన సమావేశము జరిగినది. జనగామ పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ బి. వారాయణరెడ్డి బి.డి.ఓ. విద్యా విస్తరణ అధికారి శ్రీ వి. కొమరయ్య పంచాయితి విస్తరణ అధికారి శ్రీ జె. జనార్దనరెడ్డి వ్యవసాయ అధికారి శ్రీ కె. సత్యపాల్ రెడ్డి ఆరోగ్య విస్తరణ అధికారి, మేనేజరు ఎన్-ఇ-ఎ శ్రీ వెంకటరెడ్డి పలువురు గ్రామ ప్రముఖులు తమ బలిపాల్గొన్నారు ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ శివరావు శ్రీ ఎ. కొమరయ్య పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ జి. వారాయణరెడ్డి శ్రీ కె. సత్యయ్య ఉపన్యసించిరి

ఈ సందర్భంలో జరిగిన సహపంక్తి భోజనములో జాతి భేదము లేకుండా అందరు పాల్గొనిరి.

సాయంత్రం సమావేశమునకు శ్రీ కె. సత్యయ్య అధ్యక్షత వహించి బహుమతుల ప్రదానము గావించిరి.

రఘునాథపల్లి

ఉదయం మాధ్యమిక పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకను ఎగురవేసిరి ఆ తరువాత జరిగిన ఊరేగింపులో గ్రామ ప్రముఖులు విద్యార్థులు అధికారులు అధికారులు పాల్గొన్నారు స్టేషన్ బస్తీ బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జండా ఎగుర వేసిరి పాఠశాల ఆవరణలో జరిగిన బహిరంగసభకు గ్రామ సర్పంచ్ అధ్యక్షత వహించిరి

స్థానిక రెవిన్యూ గిర్దావర్ ఆటల పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు

స్థానిక భారీ సహకార సంఘం కార్యాలయముపై సంఘాధ్యక్షులు శ్రీ రంగాచార్యుల పతాకావిష్కరణ గావించిరి.

సాయంత్రము 5 గంటలకు జనగామ పంచాయతిసమితి అధ్యక్షులు శ్రీయుత జి. వారాయణరెడ్డి భారీ సహకార సంఘం కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో సాయంత్రం జరిగిన బహిరంగ సభకు కోఆపరేటివ్ సర్కిలిస్టార్ శ్రీ వరం అధ్యక్షత వహించారు.

సంఘ కార్యదర్శి నివేదిక చదివి వినిపించిరి

అనంతరము సంఘ కార్యదర్శి ప్రసంగాలతో సమావేశము ముగించి అల్పాహార విందు కావించబడినది.

బాలానగర్

బాలానగర్

వాణిజ్యభూమి

కలకత్తా, బొంబాయి స్టాక్ మార్కెట్లలో స్టీల్స్, టెక్స్‌టైల్స్ పేర దర తగ్గుదల

కలకత్తా ఆగస్టు 20

నిన్నటి రోజున పార్లమెంట్‌లో అశ్చర్యంగా ప్రవేశపెట్టబడిన అనుబంధ బడ్జెట్ ప్రతి పాదనలు కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజిని ఒక్క కుదుపు కుదిపి పెక్కు ప్రముఖ కంపెనీల షాటాల ధరలు భారీ ఎత్తున పడిపోయాయి

ఇండియన్ బరన్స్ షాటాల ధర ఒక సందర్భంలో 28.30 వరకు కూడా తగ్గింది. అయితే ఈ రోజు ప్రారంభ దరలలో ధరలు కొంత మేరకు నిలదొక్కుకుంటూ ఉన్నాయి. జీవిత భీమా సంస్థ కొన్ని కంపెనీల షేర్లను కొనుగోలు చేయ బోతున్నదనే వార్తలు కొంత వరకు మేలు చేశాయి. ఉక్కుపై కంట్రోలు తీసివేయబడగలదన్న వదంతులు కూడా కొంత ఆశాజనకంగా ఉన్నాయి.

ముగింపు ధరలు (ఆగస్టు 20)

క్లియర్డ్ సెక్యూరిటీలు:-

బిర్లా జనవరి 24-00 గెస్ట్ కీన్ విలియమ్స్ 20-06; డబ్లస్ రబ్బర్ 28-94 హిందుస్తాన్ మోటార్స్ 15-12 ఇండియన్ అల్యూమినియమ్ 28-94 ఇండియన్ కేబుల్ 31-50, ఇండియన్ కాపర్ 2-68, ఇండియన్ బరన్స్ 28-68, కె. కె. కాటన్ 8-50 కోకోరామ్ ఇండస్ట్రీస్ 11-94 టరియంట్ పేపర్ 31-85 రోహ్‌టాస్ ఇండస్ట్రీస్ 6-56 టెక్‌స్టయిల్ మెషినరీ 22-25

వాన్‌క్లియర్డ్ సెక్యూరిటీలు:-

3 శాతం రుణం (1966) 54-25 3 శాతం రుణం (1966-76) 88-10 4 శాతం రుణం (1969) 98-30 4 శాతం రుణం (1970) 99-10 4 శాతం (1967) 96-40.

బ్యాంకులు:- పంజాబ్ నేషనల్ బ్యాంకు 20-50

రైల్వేలు:- దేహ్రీ రోహ్‌టాస్ 0-06.

షాటర్స్:- న్యూ విక్టోరియా 0-81

కొనుగు:- భారత్ 1-09, పెట్రోల్ ఇండియా 8-05 యునైటెడ్ 10-50

జనవరి:- ఎంపైర్ 10-00 మేగ్నా 8-25, కలకత్తా 88-00.

మైనింగ్స్:- అస్సామ్ పిల్లికునైట్ 5-50,

సిమెంట్స్:- చార్మియా 11-84.

కెమికల్స్:- కెమికల్స్ అండ్ ఫైబర్స్ 14-00, ఇండియన్ ఎక్స్‌ప్లోజివ్స్ 21-00.

ఎలక్ట్రికల్స్:- కలకత్తా 14-31.

ఇంజినీరింగ్స్:- చార్మియా బరన్ 10-00. ఎస్కార్ట్స్ 11-25 జె. కె స్టీల్ 15-12, కెల్వినేటర్ 26-37. కుమర్ ధూళి 4-60 రేమాండ్ 8-87

ఇన్సులేటర్స్:- రుబీ జనరల్ 11-25

మిశ్రమజాలిశాలా:- అల్యూమినియమ్ కార్పొరేషన్ 10-00. ఆంగ్లో ఫ్రెంచ్ బరన్స్ 20-00 అమెరికన్ రిఫిజిరేటర్ 9-76 బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ 8-37 బ్రిటిష్ పెయింట్స్ 19-77 బ్రిటానియా బిస్కట్లు 84-87 ఎలెక్ట్రికల్ కన్‌స్ట్రక్షన్ 11-72 ఇంగ్లీష్ ఎలెక్ట్రిక్ 12-19 గుడీ ఇయర్ 16-75 హిందుస్తాన్ అల్యూమినియమ్ 12-62 మెటల్ బాక్స్ ఇండస్ట్రీస్ 7-75 ఫిలిప్స్ కార్బన్ 11 59 రాలి 110-00 సాలాలెస్ 13-62 యూనివర్సల్ కేబుల్ 9-31

పేపర్ మిల్స్:- విక్టోర్ 10-75 టిటాఘడ్ 8-50.

షిప్పింగ్ - ఇండియా స్టీమ్‌షిప్ 5-91.

సుగర్స్:- రజాబులాండ్ 7 44

టీ:- భారత్ 149.00 బ్రూక్ బాండ్ 7-66 జిల్లాపుకురి 22-00 హర్మాగజూరి 30-25 సిపోయ్ 13-00.

ప్రివిలేజ్డ్ షాటాలు:-

ఎలెక్ట్రిక్:- కలకత్తా 7-00.

ఇంజినీరింగ్స్:- ఇండియన్ బరన్స్ 74-50

టెక్స్‌టైల్స్:-గ్యాంజెస్ హైడ్రాలిక్స్ 46 00

యూనిట్ రేటు

బొంబాయి ఆగస్టు 20

రేపటిరోజున 21వ తేదీ యూనిట్ ట్రస్టు ఆఫ్ ఇండియా యూనిట్ రేటు అమ్మకపు ధర 10-15. తిరిగి కొనుగోలు ధర 10-00.

మద్రాసుస్టాక్ ఎక్స్ఛేంజి

మద్రాసు ఆగస్టు 20

నేడు మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం పరిమితంగానూ మందకొడి ధోరణిలోనూ సాగింది.

ప్లాంటింగ్స్‌లో పెరియార్‌మలై షాటాలలో క్రిందటి ముగింపుధర స్థాయిలోనే వేలాలు జరిగాయి.

టెక్‌స్టయిల్స్‌లో మదురమిల్స్ షాటాలు ధరలో మార్పులేకుండా చేతులు మారాయి.

మిశ్రమ జాలిశాలలో అశోక్ లేయాండ్స్ షాటాల ధర 5 పైసలు మెట్టూరు కెమికల్స్ షాటాలధర 5 పైసలు తగ్గాయి

ముగింపు ధరలు (ఆగస్టు 20

బాయిదాజాలిశాలా:-దక్కన్ సుగర్ 9-45 బ్లూమౌంటెన్ 2-25 కొచ్చిన్ సుగార్ 5-80 కన్సాలిడేటెడ్ కాఫీ 25-35 ఫౌకర్ లాసీన్సాలి 8-00 పెరియ కరుపై 8-68, అమ్మ 132-50, మధుర 83-75, సౌత్ ఇండియా విస్కోస్ 104-00 తిరువాన్కూరు రేయాన్స్ 14-90, అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 18-00, అశోక్ లేయాండ్స్ 6-00 బాల్మియా సిమెంట్ 11-65, ఇండియా సిమెంట్ 5-00. మెట్టూరు కెమికల్ 12-25

భారత ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం (1985) 98-00 4 1/2 శాతం (1986) 99-9 మద్రాసు ప్రభుత్వ రుణాలు 4 1/4 శాతం (1970) 92-80 4 1/4 శాతం (1972) 91-55 4 1/2 శాతం (1974) 89.50.

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంకు 151-00 ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 188-00 పంజాబ్ నేషనల్ బ్యాంకు 20-75

సుగర్స్:- ఆంధ్రా 11-50. భావేరి 90-80 ఇ ఐ. డి. 93-00, కె.సి పి 22-30, మైసూరు 17-87.

రబ్బర్:-కైలాస్ 4-08 మలంకరా 16-75. రాజగిరి 25-50 వైపుందం 85-40.

టీ: దేవమోలా 29-85 హైరెబూరియా 12 86 హైల్యాండ్ 14-92 నాన్‌మఖ్ 22-10 పాల్కహైడ్ 24-75 పీ మేడ్ 21-37 యునైటెడ్ నీలగిరి 21-37

కాఫీ:- కాఫీ ల్యాండ్స్ 16-90 రాజేంద్ర 12-00.

టెక్‌స్టయిల్స్:- బెంగుళూరు వుల్రెస్ 271-40 బకింగ్ హామ్స్ 245-00 కోయంబతూరు కాటన్ 156-40 కోయంబతూరు వీవింగ్ 194-00. ధరలక్ష్మి 173-00 మెట్టూరు 209-50, ప్రీమియర్ 248-00 రాజలక్ష్మి 79-60. వాసంత 212-00 వెంకటేశ్వర 184-00

సిమెంట్:- బిర్లా 9-90.

కెమికల్:- ఫ్యాక్స్ 4-70 తిరువాన్కూరు కెమికల్స్ 18-80.

ట్రాన్స్పోర్ట్:- స్టాండర్డ్ మోటార్స్ 10.00 ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్ 168-00

మిశ్రమ జాలిశాలా:- విస్సా 287-50 కార్బొరండమ్ 174-00. మద్రాసు రబ్బర్ 8-60, ఫ్యారీస్ కెమికల్స్ 2-52 ఆర్యలిఇండియా 118-50. టెక్‌స్టయిల్స్ 118-00 యునైటెడ్ కెమికల్స్ 19-06 వెస్టర్న్ ఇండియా ప్లైవుడ్ 188-50

బొంబాయిస్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి ఆగస్టు 20

నిన్నటి రోజున పార్లమెంట్‌లో అశ్చర్యంగా ప్రవేశపెట్టబడిన అనుబంధ బడ్జెట్ ప్రతిపాదనలు తెలియడంతోనే బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజిలో ఒక్కసారిగా పడిపోయిన స్టీల్ ధరలు కొంత మేరకు పుంజుకున్నాయి. నేడు జరిగిన స్టాక్ ఎక్స్ఛేంజి ప్రత్యేక సమావేశంలో ప్రారంభధరలు చాలా మందకొడిగా ఉన్నాయి ముఖ్యంగా స్టీల్ సెంచరిమిల్స్, నేషనల్ రేయాన్స్ షాటాలలో ఈ మందకొడి ధోరణి బాగా కనిపించింది

స్టీల్స్‌లో కాకాజీర్గరి, ఇండియన్ బరన్స్ షాటాలధరలు నిన్నటి తగ్గుదలకు కొంత మేరకు భర్తీఅయి పెరుగుదల చూపింది. కాకా లోకోమోటివ్స్ బోల్టాన్, హిందుస్తాన్ మోటార్స్ షాటాల ధరలు మరింతతగ్గుదల చూపగా రిడియా కాకా కెమికల్స్ అపోలో యేటెడ్ సిమెంట్ కంపెనీల షాటాల ధరలు స్వల్పంగా తగ్గుదలచూపగా

మొత్తంమీద వ్యాపారం పెద్ద ఎత్తునే జరిగింది

ముగింపు ధరలు (ఆగస్టు 20)

స్టీల్స్:- కాకా జీర్గరి 149 50 ఇండియన్ బరన్స్ 24-60

టెక్‌స్టయిల్స్:- సెంచరిమిల్ 513-60 స్టాండర్డ్ 278-00 బొంబాయి డైయింగ్ 64-70. వెంట్‌వర్త్ ఇండియా 42-50. కోహినూర్స్ 272-00.

మిశ్రమజాలిశాలా-నేషనల్ రేయాన్స్ 882-50 కాకా లోకోమోటివ్స్ 213-00 వోల్టాస్ 185-00 హిందుస్తాన్ మోటార్స్ 16-12 గ్వాలియర్ రేయాన్స్ 88-00 ఫిలిప్స్ కన్‌స్ట్రక్షన్ 186-00 సింధియా 18-98 అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ 148-75. కాకా కెమికల్స్ 18-56 ఇండియన్ డైస్టఫ్ 174-50

నగదు జాలిశాలా-బరోడా రేయాన్ 64-00 సి టెటిక్స్ అండ్ కెమికల్ 64 00 సౌత్ ఇండియా విస్కోస్ 104-50.

నగరమార్కెట్

కె.జయప్రకాశ్ రామ్ అండ్ కంపెనీ

ఫోన్: 41255

100కిలో గ్రాముల తూకం

శుక్రవారం, 20-8-1965

తెల్ల జొన్నలు	78-00	88-00
చప్టి జొన్నలు		
పచ్చ జొన్నలు	65-00	68-00
సజ్జలు	102-00	130-00
కందులు	90--00	96-00
ఎర్రకందులు	80-00	84-50
పెసలు	82-00	87-50
మినుములు	84-00	75-75
శనగలు	138-00	145-00
ఉలవలు	66-00	68-00
వెల్లంగి	84-00	55-00
మిర్చి	160-00	220-00
చింతపండు	140-00	222-00
ఉల్లిగడ్డ	17-00	24-60
గోధుమలు	125-00	135-00
ఎర్రగోధుమలు	109-00	110-00
మక్కగోధుమలు	110-00	120-00
కుసుమలు	80-00	84-00
నువ్వులు	150-00	180-00
యిలాకివలకు	116 00	130-00
పెనిపప్పు	162-00	166-00
ఆముదాలు	88-00	90-00
ప్రత్తిగింజలు	60-00	61-00
పెద్దకందిపప్పు	125-00	128-00
చిన్నకందిపప్పు	115-00	118-00
మినప పప్పు	94-00	96-00
పెసరపప్పు	115-00	122-00
పిరిపెసరపప్పు	122-00	125-00
ధనియాలు	200-00	210-00
చింతగింజలు	60-00	70-00
మూకె (10 కిలోలు)		

దేశ సమైక్యత హిందీ ఎంతైనా అవసరం

మంత్రి గురుమూర్తి

అభిభాషణ

హైదరాబాద్ ఆగస్టు 20

"హిందీ నేర్చుకోవడం చాలా అవసరం హిందీ నేర్చుకోవడము చాలా తేలికగా కూడా తెలుగు ఇంగ్లీషు మాదిరిగా హిందీలో కూడా తగినంత కృషి చేస్తే ఎక్కువ మంచిది హిందీ తెలిసిన వారు దేశంలో చాలా ఎక్కువ మంది ఉన్నారు ప్రభుత్వ కార్యకలాపాలలో హిందీకి ప్రాధాన్యత లభిస్తూ ఉన్నది." అని మంత్రి శ్రీ గురుమూర్తి విజయనగర్ కాలనీలో జరిగిన హిందీ తరగతుల సమావర్తన ఉత్సవ సభలో ప్రసంగిస్తూ అన్నారు. శ్రీ వెంకటేశ్వర హిందీ మహా విద్యాలయ అధ్యక్షుడు ఈ సమావర్తనోత్సవం ఈనెల 16వ తేదీ సాయంత్రం జరిగింది. సభకు డాక్టర్ దివాకర్ల వెంకటావధాని అధ్యక్షత వహించారు

విద్యాలయ సంచాలకులు శ్రీ చవాకుల నరసింహమూర్తి స్వాగతంచెబుతూ విద్యాలయ ప్రగతిని హిందీ ప్రాముఖ్యాన్ని వివరించారు మంత్రి శ్రీ గురుమూర్తి హిందీలో ప్రసంగిస్తూ తాను ఏ గురువువద్ద హిందీ నేర్చుకోలేదని, తనంత తానే ఆ భాషను నేర్చుకుని మాట్లాడటం నేర్చుకున్నానని చెప్పారు తరువాత విద్యార్థులకు బహుమతిప్రదానం చేశారు

సభాధ్యక్షులు డాక్టర్ దివాకర్ల వెంకటావధాని ఉపన్యసిస్తూ ప్రతిరంగములోనూ ఇంగ్లీషు హిందీ తెలుగు నేర్చుకోవాలని చెప్పారు. అన్ని భాషలకు తల్లి భాష అయిన సంస్కృతాన్ని మరువకూడదని అన్నారు. హిందీభాషను నేర్చుకోవడం వల్ల ఎక్కువగా ఉండటమువల్ల హిందీ రాజభాషగా పెట్టవలసి వున్నదని సంస్కృతి సంస్కరణకు అవసరమైనది హిందీయే గానీ ఇంగ్లీషు కాదని ఆయన అన్నారు తెలుగుతోపాటు హిందినికూడా నేర్చుకోవడంవల్ల ఎంతో ప్రయోజనమున్నదని ఆయన చెప్పారు.

దక్షిణభారత హిందీ ప్రచారసభ కార్యదర్శి శ్రీ పారంగపాణి హిందీ ప్రేమిమండలి అధ్యక్షులు శ్రీ అయ్యప్పశాస్త్రి విద్యాలయ ప్రిన్సిపాలు శ్రీ వందనాలు విద్యార్థి సంఘాధ్యక్షులు శ్రీ జి వెంకటరెడ్డి హిందీప్రాశస్త్యాన్ని గురించి ప్రసంగించారు.

విద్యాలయ విద్యార్థుల లిఖిత పత్రిక గీతాంజలికి మంత్రి శ్రీ గురుమూర్తి పారితోషికం బహుమతులు చేశారు. శ్రీ ఎస్ ఎస్ జగన్నాథరావు వందన సమర్పణ చేశారు.

భారత దేశానికి కెనడా గోధుమలు

న్యూఢిల్లీ ఆగస్టు 20

ఈ సంవత్సరం కెనడా ఒక లక్ష 50 వేల టన్నుల గోధుమలను ఇండియాకు సరఫరా చేస్తుంది.

నెహ్రూగురించి రాష్ట్రపతి ప్రసంగాలు గ్రంథంగా ప్రచురణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20

"మన తరంలో మనకు కన్పించిన మహా వ్యక్తులలో జవహర్ లాల్ నెహ్రూ గొప్ప రాజకీయజ్ఞుడు మానవస్వేచ్ఛా స్వాతంత్ర్యాల పరిరక్షణకు ఆయన సాగించిన కృషి విస్మరింపరానిది". అని భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జవహర్ లాల్ నెహ్రూనుగురించి తన రచనల సంపుటిలో ప్రకటించారు "అన్ నెహ్రూ" అనే పేరుతో ఇంగ్లీషులో ప్రచురితమయింది ఈ పుస్తకం నెహ్రూ అస్తమించిన కొద్దిగంటల తరువాత భారత జాతి సమక్షంలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ చేసిన రేడియో ప్రసంగం యిందులో కొంత అధ్యాయం

నెహ్రూ మ్యూజియంకు ప్రారంభోత్సవం జరుపుతూ రాష్ట్రపతి యిలా అన్నారు: "నెహ్రూ కన్నుమూశారు ఆయన గొంతు యిక మనం వినలేము కాని ఆయన రచనల ద్వారా ఆయన సందేశాన్ని మనం విస్మరించం మన జాతి జాతీయతంలో ఆయన అంతర్భాగమై పోయారు"

0 పుటలుగల యీ పుస్తకాన్ని కేంద్ర సమాచార రేడియో మంత్రిత్వ శాఖకు చెందిన ప్రచురణల విభాగం వెలువరించింది

కవాడిగూడలో స్వాతంత్ర్య దినోత్సవం

హైదరాబాద్ ఆగస్టు 20

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భములో బస్తీ కార్యవర్గ సభ్యులు సాంఘిక స్వాతంత్ర్య దినోత్సవము పై భవనములో జరిపారు ఈ సందర్భములో ఏర్పాటు చేసిన సభకు బస్తీ ముఖ్య సభ్యులు కౌన్సిలర్ శ్రీ ఎ ముత్యం గౌడ్ అధ్యక్షత వహించారు సమావేశానికి దేశ భద్రతకు స్వాతంత్ర్యానికి ప్రమాదం పొంచివుందని మనం అప్రమత్తులై ఉండి దేశాన్ని పరిరక్షించుకోవాలని ఎటువంటి త్యాగానికైనా వెనుదీయరాదని ఆయన అన్నారు బస్తీ కార్యకర్తలు కార్యాలయం నిర్మించిన మన్నన్ స్థలము వద్ద జాతీయపతాకం ఆవిష్కరణ చేశారు యమ్ దర్పాల్ పి వంశాజీరావు సత్యనారాయణ మొదలగు బస్తీ ప్రముఖులు ఉత్సవములో పాల్గొన్నారు

"ఇండియన్ పొలిటికల్ ఎడ్యుకేషన్" కు అధ్యక్షుడుగా ఎన్నికైన ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీ అరవింద ఎన్. మఫత్‌లాల్.

నేషనల్ కామర్స్ డిప్లొమాకు గుర్తింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 20

ప్రభుత్వోద్యోగాలకిప్పటం విషయంలో నేషనల్ డిప్లమో ఇన్ కామర్సును విశాఖ డిగ్రీకి సరిసమానమైందిగా భారత ప్రభుత్వం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గుర్తించాయి

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ ఎకౌంటెంట్సు నిర్వహించే పరీక్షలకు పాస్ అయిన అభ్యర్థులను అనుమతించే విషయంలో ఈ సంస్థ నేషనల్ డిప్లమా ఇన్ కామర్సును విశాఖ డిగ్రీకి సమానమైందిగా పరిగణించింది ఎకౌంటెంట్ విద్యార్థులను ప్రవేశపెట్టుకునే విషయంలో నేషనల్ డిప్లమా ఇన్ కామర్సును విశాఖ డిగ్రీకి సరిసమానమైందిగా కలకత్తా విశ్వవిద్యాలయం ఉస్మానియా అలీ విశ్వవిద్యాలయాలు గుర్తించాయి భారత ప్రభుత్వం అక్కడి పాస్టు కోరిన ప్రతిపాదిత విశ్వవిద్యాలయాలు యింతవరకు గుర్తించలేదు ఆ విశ్వవిద్యాలయాలు తిరిగి ఈ విషయమై అభ్యర్థించబడుతున్నాయి.

కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా, ఈ రోజున లోక్‌సభలో ఈ సమాచారం తెలియచేశారు.

జమ్మూకాశ్మీరు పరిహద్దులలో ప్రజలకు అయుధాలు

శ్రీనగర్ ఆగస్టు 20 (పి.టి.ఐ)

జమ్మూ కాశ్మీర్ పరిహద్దు ప్రాంతాలలోని ప్రజలకు ఆయుధాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు రక్షణ ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ ఇటీవల పరిహద్దు పాంతాల ప్రజలకు ఆయుధాలను కోరారని, వారి విజ్ఞప్తిని పురస్కరించుకుని కొన్ని వేల రైఫిళ్లను ఇవ్వడం జరుగుతుందనీ తెలుస్తున్నది.

ప్రాథమిక విద్యా వ్యాప్తిలో గురజాల సమితి ప్రగతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ ఆగస్టు 20

గురజాల పంచాయతీ సమితిలో గల ప్రాథమిక పాఠశాలల అభివృద్ధికి గత 6 నెలలనుండి కృషి జరుగుతున్నదని ఈ అభివృద్ధి పథకమును సమర్థవంతముగా అన్ని పాఠశాలలలో అమలు పరచు కార్యక్రమమునందు గ్రామసర్పంచులు సమితి అధ్యక్షులు పూర్తిసహకారము నొసగుచున్నారు

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భముగా ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కార్యక్రమమును అమలు జరుపవలయునని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, విద్యాశాఖాధికారి కోరగా ఒకగిన ఆదేశమును పురస్కరించుకొని యీ సమితి పరియాలోగల చెర్లగుడిపాడు, గురజాల గ్రామములలో అభివృద్ధి పథకము అమలు జరుపబడినది.

చెర్లగుడిపాడు గ్రామములో ఈ నెల 15వ తేదీన 6వ తరగతికి ప్రారంభోత్సవము జరుపబడినది సమితి అధ్యక్షులు శ్రీ కంపాల రామదాసు గ్రామస్థులు శ్రీమదాసముతో నిర్మించిన రోడ్డువరకు ఆదివారాయణ పురమునకు ప్రారంభోత్సవము చేసిరి. దాసు డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ యమ్. గోపాలకృష్ణారెడ్డి పెంజాసుగుర పేరిట-శ్రీ కె. మల్లికార్జునరావు-మ్యాక్నళ్ళ ఇన్ స్పెక్టర్ 6వ తరగతికి ప్రారంభోత్సవము చేసిరి. శ్రీ జి మోజెస్ విద్యావిస్తరణాధికారి-జటలలో గెలిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానము చేసిరి గ్రామ సర్పంచ్ - శ్రీ బి. నాగాయణ పాఠశాలాభివృద్ధికి 200 రూపాయలు విరాళ మొసగిరి శ్రీ అడపాలపరసింహారావు గడియారమును విరాళముగా నిచ్చిరి తదితర గ్రామపెద్దలు సుమారు 800 రూపాయల విలువగల పర్నిచరు పాఠశాలకు దానము చేసారు గురజాల గ్రామములోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు యీ అభివృద్ధి కార్యక్రమమును పురస్కరించుకొని రు. 600 విలువగల సామగ్రులను విద్యాభిమానులనుండి సేకరించుకొన్నారు.

సంజీవరెడ్డి రాజ్యసభ సభ్యత్వం వచ్చే ఏప్రిల్ నెలతో పూర్తి

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ ఆగస్టు 20

వచ్చే సంవత్సరం ఏప్రిల్ రెండవ తేదీన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆరుగురు రాజ్యసభ సభ్యులపదవీకాలముగుస్తుంది కేంద్ర ఉక్కుపరిశ్రమలు గమల శాఖా మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికూడా ఈ సభ్యులలో గలరు.

ఈ విధంగా పదవీకాలం ముగిస్తున్న ఇతర సభ్యులు శ్రీ బూర్గుల రామకృష్ణరావు అల్వార్ అలీఖాన్, కె యల్. నరసింహం కోట పున్నయ్య, మాకినేని బసవపున్నయ్య మినహా మిగతా సభ్యులందరూ కాంగ్రెసుపార్టీ పక్షమున రాజ్యసభకు ఎన్నికయిన వారే

వచ్చే సంవత్సరం మార్చినెల ప్రాంతంలో జరుగనున్న రాజ్యసభ ఎన్నికలలో కాసవపళలనుండి రాజ్యసభ సభ్యులను ఎన్నుకుంటారు.

రాజ్యసభ సభ్యుడు శ్రీ కె.సి. రాగిరెడ్డి రాజీనామా పలితంగా నిర్వచిన ఖాళీ స్థానంలో శ్రీ నీలం సంజీవరెడ్డి ఎన్నికైనారు.

పైన చెప్పిన తేదీనాటికి రాజ్యసభలో శ్రీ కోట పున్నయ్య సభ్యత్వకాలం ఆరేళ్ళు పూర్తవుతాయి అల్వార్ అలీఖాన్ 1956వ సంవత్సరం నుండి రాజ్యసభ సభ్యులు బూర్గుల రామకృష్ణరావు 1962 ఉపఎన్నికలలో రాజ్యసభకు ఎన్నికైనారు.

ఈ సభ్యులందరిలోనూ శ్రీ మాకినేని బసవపున్నయ్య ఎక్కువకాలంగా రాజ్యసభ సభ్యులుగా ఉన్నారు. ఆయన 1952లో రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైనారు.

దేవరకొండ ఎస్.జి.వోల సంఘం ఎన్నికలు

దేవరకొండ ఆగస్టు 20

దేవరకొండ ఎస్ జి వోల సంఘం ఎన్నికలు యీనెల 17వ తేదీన శ్రీ వాగిరెడ్డి అధ్యక్షతన జరిగినవి, ఈ దిగువ సభ్యులతో కార్యనిర్వాహక వర్గమును ఎన్నుకున్నారు.

శ్రీ కె ఆర్ శర్మ అధ్యక్షులు శ్రీ పికల్ ఉపాధ్యక్షులు శ్రీ ఎ రామిరెడ్డి కార్యదర్శి ఎం పురుషోత్తమరెడ్డి కోశాధికారి

శ్రీ సోదరి అలీ వందన సమర్పణ చేశారు.

దక్షిణాది రాష్ట్రాల ప్రణాళికలపై ఈనెలాఖరున చర్చలు

పానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుని ప్రకటన

బొంబాయి ఆగస్టు 20 (పి.టి.ఐ) రాష్ట్రాలకు పంపిణీచేసిన వార్షిక ప్రణాళికల వివరాలను సేకరించడం వల్ల వచ్చే సంవత్సరారంభంలో జరుగుతుందని ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా నేడు ఇక్కడ పత్రికా ప్రతినిధులకు చెప్పారు

దక్షిణరాష్ట్రాల ప్రణాళికలనుగురించి ఆగస్టు 28 29 తేదీలలో బెంగుళూరులో చర్చలు జరుపుతామన్నారు.

సంవత్సరంపాటు ప్రణాళికనునిలుపు చేయవలసినదిగా కొందరు చేస్తున్న సూచనలను ప్రస్తావిస్తూ ఆ సూచనలను అమోదించే ప్రసక్తి లేదని శ్రీ మెహతా చెప్పారు

వచ్చే మార్చితో వార్షిక పంచవర్ష ప్రణాళిక సమూలా ప్రారంభం జరుగుతుందని శ్రీ అశోక్ మెహతా చెప్పారు

సికిందరాబాద్ రేసులు

సికిందరాబాద్ ఆగస్టు 20

ఆగస్టు 28 తేదీ ఆదివారం జరుగనున్న 2వ సికిందరాబాద్ రేస్ క్లబ్‌లో ఈ దిగువ పేర్కొన్న గుర్రాలు పాల్గొంటాయి

i విజయనగరం పేట్ 1600 మీ గం 2 45 లు

ii సరగతి గుర్రాలు

1. స్వైర సమార్క్ 59 2 జెర్సు లోక్-57 1/2

ii మంజిల్‌పేట్ 1600 మీ గం 3 5 లు

iii సరగతి ఇండియన్ గుర్రాలు

1 జేఎఫ్ బెంగాల్-59 2 బాంబే కాప్-56 1/2 3 ఈ స్టర్డ్ కింగ్-44 1/2.

iii సరోజిని పేట్ - 1600 మీ గం 2-50 లు

4 తరగతి ఇండియన్ గుర్రాలు

1 బ్రాడ్ జాక్-59 2 సేవ్ కింగ్-54 1/2 3. రాస్ కాంత్ - 54 1/2 4 మాస్ సర్వోవర్-49 1/2 5 ఫ్లూర్ డిలిస్-48. 6 కామాస్-45 1/2

iv సికింద్రాబాద్ పేట్ - 1400 మీ గం 4 25 లు

3 4 తరగతుల గుర్రాలు

1. పిన్ ఫోనిక్స్ 59 2 తేడిశా 57 1/2 3 ఎంట్రీ రాయల్-52 1/2 4 విశాంతి 50 1/2

v మద్రాస్ కప్ - 1200 మీ గం 3.00 లు

(5 తరగతి ఇండియన్ గుర్రాలు)

1 మార్జెట్-59 2 హాలాంగ్-57 3 మెడిటెర్-53 1/2 4 విజయ్(శ్రీ)-55 1/2 5 ఇంపీరియల్ డ్రాగన్-52 1/2 6 రాయల్ లాన్సర్-51 1/2

vi బిగినర్స్ పేట్-1000 మీ గం 5.30 లు

(3 వర్ల గుర్రాలు

1. పింటాడో - 59 2 చాందిల్లా - 55 1/2 3 కాలిల్ ఫ్లాలిస్-56 4 హింద్-54 1/2

టిటుల్ ఈ పెట్టు రేసుల 3 4.5 రేసు దీరం పొడుగు 10 గంటల నుంచి 11-30 వరకు రేస్ క్లబ్ ఆవరణలో టికెటు కొనుక్కొనుటకు ప్రత్యేక ఏర్పాటు చేయబడింది.

కేంద్ర ఆర్థిక మంత్రి బొంబాయి రాక

బొంబాయి ఆగస్టు 20 యు ఎన్ ఐ

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి, ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా, డిల్లీ నుండి ప్రత్యేక విమానంలో నేడు ఇక్కడికి వచ్చారు వీరితోపాటు సహాయ ఆర్థికమంత్రి శ్రీ బి ఆర్ భగత్ ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ ఎం ఎస్ ఠాకర్ గూడా వచ్చారు

శనివారం సాంతం ఆర్థికమంత్రి తిరిగి ఢిల్లీ వెడతారు.

లింగంగూడెంలో భూమి పంపిణీ

హైదరాబాదు, ఆగస్టు 20

భమ్మడిల్లా లింగంగూడెం గ్రామంలో వినోబాయాత్రసందర్భంలో లభించిన 80 ఎకరాల భూమిని పేద వ్యవసాయదారులకు భూదానాలు శ్రీ టి వెంకట్రామనరసయ్య, శ్రీ బి రంగనాయకుల వంచిపెట్టారు. ఒక్కొక్క కుటుంబానికి 3.5 ఎకరాలచొప్పున సుమారు 26 కుటుంబాలవారికి భూమి పంపిణీ చేయబడినదని తెలుస్తోంది.

పై ఫొటోలోని శ్రీమతి ఆగస్టు 18వ తేదీ నుండి జాడ తెలియకుండా పోయింది ఆమె చెవిటిది, మూగది. ఎత్తు ఐదు అడుగులు. రామనాయక శరీరం. వత్తయిన నీలిరంగు రవిక ధరించింది

ఆమె జాడ గురించి తెలిసినవారు "శ్రీ ఎల్ సి కేసియా 4-4-238 మలాన్ బజార్ హైదరాబాద్" ఫోన్ నెంబర్ 48819 దగ్గర తెలియ చేయవలసినదిగా విజ్ఞప్తి.

జాతీయ సమైక్యతకు తోడ్పడే చలన చిత్రానికి బహుమతి

న్యూఢిల్లీ, ఆగస్టు 20

దేశీయ జాతీయ సమైక్యతనూ, భావ సమైక్యతనూ పెంపొందించే ఉద్దేశంతో నిర్మించబడిన కథా చిత్రాలలో ఉత్తమమైనదానికి 820 వేల రూపాయలు నగదు బహుమతి నివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. పదర్శనకు యోగ్యమైనవని 1965లో కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సర్టిఫికేట్లు యిచ్చిన చిత్రాలే యీ పోటీలో పాల్గొనవచ్చు ఈ పోటీకి చలనచిత్రాలు సంపేదుకు గడువు తేదీని 1965 డిసెంబరులో ప్రకటిస్తారు.

భారత ప్రభుత్వ సమాచార, రేడియో మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసిన ప్రభుత్వ బహుమతుల పథకం క్రింద బహుమతులు పొందిన చిత్రాలు లేదా యీ పోటీకి చలనచిత్రాన్ని పంపేనాటికి కనీసం 12 వారాలపాటు ప్రదర్శించబడిన చిత్రాలూ మాత్రమే యీ పోటీలో పాల్గొనడానికి అర్హమైనవి

ఉత్తమ చలన చిత్రాలకు ప్రభుత్వ బహుమతులు పథకానికి సరిపోయే నియమాలే యీ పోటీకి కూడా వర్తిస్తాయి

డా

ప్రకటన

దిగువ తెలిపిన పేర్లకు చివర "లిమిటెడ్" అని గాని "ప్రయివేట్ లిమిటెడ్" అని గాని పదాలను చేర్చకుండా సభ్యుల బాధ్యతలను పరిమితం చేస్తూ కంపెనీలుగా రిజిష్టరు చేయవలసిందిగా కోరుతూ 1962 ఆంధ్రప్రదేశ్ బాంక్ బేంకింగ్ కంపెనీ చట్టం మరియు 1956 కంపెనీల చట్టంలోని 26వ సెక్షనునుపురస్కరించుకుని ప్రభుత్వానికి దరఖాస్తులు పంపబడినాయని ఇందుమూలముగా ప్రకటించడమైనది

1. జ్యోతి విలేజ్ ఇండస్ట్రియల్ ఎసోసియేషన్ గోవిందరెడ్డిపల్లి గ్రామం గాజులపల్లి పోస్టు, వయా అరగొండ చిత్తూరు జిల్లా
2. అరగొండ విలేజ్ ఇండస్ట్రియల్ ఎసోసియేషన్ జి గొల్లపల్లి గ్రామం పోస్టు వయా అరగొండ, చిత్తూరు జిల్లా
3. బాగర్ కర్నూలు ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ ఎసోసియేషన్ బాగర్ కర్నూలు పోస్టు తాలూకా మహబూబ్ నగర్ జిల్లా
4. గుడిపాల ఇండస్ట్రియల్ ఎసోసియేషన్ కుప్పం జిల్లా, నరసాపేట పోస్టు, చిత్తూరు తాలూకా జిల్లా
5. అత్మకూరు ఖాదీ ఎసోసియేషన్ అత్మకూరు, నెల్లూరు జిల్లా
6. పల్లెపాడు ఖాదీ సోసియేషన్ పల్లిపాడు గ్రామం నెల్లూరు తాలూకా నెల్లూరుజిల్లా
7. నెల్లూరుఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ ఎసోసియేషన్, వాకిచెర్లపాడు గ్రామం, పోస్టు, బద్వేలు తాలూకా, జిల్లా
8. పొరుమామిళ్ళ ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ ఎసోసియేషన్, పొరుమామిళ్ళ పోస్టు, బద్వేలు తాలూకా కడపజిల్లా
9. చింతలపల్లి ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ ఎసోసియేషన్, చింతలపల్లి గ్రామం, కంబంపోస్టు, బద్వేలు తాలూకా కడపజిల్లా
10. వాగులకుంటఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ ఎసోసియేషన్, వాగులకుంట గ్రామం రామేశ్వరంపోస్టు, బద్వేలు తాలూకా, కడపజిల్లా
11. రాజాఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ ఎసోసియేషన్, వాలిగోట పోస్టు, కడప తాలూకా కడపజిల్లా
12. పిట్టాయిపల్లి ఖాదీఅండ్ విలేజ్ ఇండస్ట్రీస్ ఎసోసియేషన్, పుటాయిపల్లి గ్రామం, బొయినపల్లి పోస్టు బద్వేలు తాలూకా, కడపజిల్లా.
13. కంపా సముద్రం ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ ఎసోసియేషన్ కంపా సముద్రం పోస్టు, ఉదయగిరి తాలూకా నెల్లూరు జిల్లా
14. ఆంధ్రకేసరి ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ ఎసోసియేషన్, ఇంజనీరింగ్ మెట్లు వెనుక వైపు, హైదరాబాద్-7.
15. గుంటపల్లి ఖాదీ సంఘం గుంటపల్లి గ్రామం, పోస్టు బద్వేలు తాలూకా కడపజిల్లా.
16. పెద్దరాజుపల్లి ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ ఎసోసియేషన్, దెందవేలపట్నం బద్వేలు తాలూకా కడపజిల్లా
17. వంజేపురాయు ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ ఎసోసియేషన్, కమ్మపాలిపల్లి, కలూటపోస్టు, జమ్మలమడుగు తాలూకా కడపజిల్లా.
18. శివపురం ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ ఎసోసియేషన్ శివపురం అన్నవరం పోస్టు వయా కాజిపేట, ప్రొద్దుటూరు తాలూకా కడపజిల్లా.
19. మెదుకూర్ ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ ఎసోసియేషన్, మెదుకూరు పోస్టు ప్రొద్దుటూరు తాలూకా కడపజిల్లా
20. తిప్పిరెడ్డిపల్లి ఖాదీఅండ్ విలేజ్ ఇండస్ట్రీస్ ఎసోసియేషన్, తిప్పిరెడ్డిపల్లి పోస్టు, ప్రొద్దుటూరు తాలూకా కడపజిల్లా.
21. సర్వారెడ్డిగారిపల్లి ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ ఎసోసియేషన్ సర్వారెడ్డిగారిపల్లి, సోమారెడ్డిపల్లి పోస్టు బద్వేలు తాలూకా, కడప జిల్లా.

ఈ కంపెనీల ప్రధాన లక్ష్యం ఖాదీ మోటార్ల పరిశ్రమలను పెంపొందించడమే కంపెనీల పత్రికా సమావేశాలు ప్రభుత్వపు పైన తెలిపిన చిరునామాలలో చూసుకోవచ్చును.

ఏ వ్యక్తికయినాగాని, కంపెనీ లేక కార్పొరేషను కయినాగాని పైవిధంగా దరఖాస్తులను పంపుకున్న విషయంలో ఏ విధమైన ఆక్షేపణలున్నా, వాటిని ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 30 రోజులలోగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమల శాఖ డెప్యూటీ సెక్రటరీకి ఆంధ్రప్రదేశ్ బాంక్ రేడింగ్ కంపెనీల రిజిష్ట్రారు వారికి వ్రాతపూర్వకంగా తెలియ జేయవలెను

(సం.) ప్రెసిడెంట్

1. రెడ్డివారి వెంకటస్వామిరెడ్డి
2. అరి ఆంజనేయులు నాయుడు
3. మేడ సుబ్బారాయులు గుప్త
4. పట్ట పాటిశి రాములునాయుడు
5. పుచూరు యాదిరెడ్డి
6. దుచూరు వెంకటరమణారెడ్డి
7. గెట్టి కోటిరెడ్డి
8. ఎస్. హుస్సేన్ రెడ్డి
9. నాగిళ వెంకటసుబ్బయ్య
10. పి. తిమ్మారెడ్డి
11. పి హెచ్ పాపిరెడ్డి
12. కలూరి సుబ్బారెడ్డి
13. ఎమ్ వెంకటేశ్వర రెడ్డి
14. ఇ సీతారామరెడ్డి
15. రావూరి రామాయాయుడు
16. విజవేముల వెన్నారెడ్డి
17. పి సి హనుమంతనాయుడు
18. ఎల్ రామిరెడ్డి
19. జి సుబ్బారాయుడు
20. ఎమ్ సంజీవరాయుడు
21. ఆర్. నరసింహారెడ్డి

(R-3412)

బస్రతామండలికి ఫిర్యాదుచేసేయోచన లేదని భుట్టో ప్రకటన

కరాచీ ఆగస్టు 20 (పిటిఐ)

ప్రస్తుతం కాశ్మీర్ సమస్యను భద్రతా మండలికి తీసుకువెళ్ళే ఉద్దేశం పాకిస్తాన్‌కు లేదని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి జుల్ఫీ భుట్టో నిన్న ఇక్కడ అన్నారు.

ముందు జరగబోయే పరిణామాలను గూర్చి కాదనిపుడే ఊహించలేనని భుట్టో అన్నారు.

కాశ్మీర్ సరిహద్దులోని మూడు స్థావరాలను భారతదేశం ఆక్రమించుకున్న దృష్ట్యా, యీ సమస్యనుతిరిగి భద్రతా మండలికి తీసుకువెళ్ళే యోచన ప్రస్తుతానికి లేదని భుట్టో నిన్న ఇక్కడ పత్రికా గోష్ఠిలో అన్నారు.

పాకిస్తాన్ శాంతి కాముక దేశమని భారతదేశం యీ వాస్తవాన్ని గుర్తించుకున్నందుకు పాకిస్తాన్ ఎదురు చెప్పకుండా తయారవలసిన అవసరం లేదని భుట్టో అన్నారు.

కాశ్మీర్‌లోని పాక్ అతిక్రమణ దారులను "స్వాతంత్ర్య యోధులు" అభివర్ణించిన విషయమై పాకిస్తాన్ వారిని పూర్తిగా బలపరుస్తుందని భుట్టో అన్నారు.

కాశ్మీర్‌లోని సమితి సైనిక పరిశీలకులకు రాష్ట్రంలో జరిగే సంఘటనలపై అభిప్రాయం వ్యక్తపరిచే హక్కు లేదని అది వారి పరిధిలోని విషయం కాదని అన్నారు.

కాశ్మీర్ పరిస్థితిపై సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ వ్యక్తపరచబడాయిదా వేయడాన్ని గూర్చి ప్రస్తావిస్తూ, కార్యదర్శి తన ప్రకటనలో కాశ్మీర్ ప్రజల అభిమతాన్ని కూడా దృష్టిలో ఉంచుకోగలరని భుట్టో అభిప్రాయం ప్రకటించారు ఈ వివాదం విషయంలో సమితి తీర్మానాలను అమలు పరచడంపై ఉథాంట్ ఎక్కువ శ్రద్ధ వహించగలరని కూడా అభిప్రాయం ప్రకటించారు.

కచ్ ఒప్పందంపై చర్చలను రద్దుచేసి వివాదాన్ని బ్రిఖ్నవల్ కు వివేదించడం విషయంలో పాకిస్తాన్ కుసంబంధించినంత వరకుఒప్పందాన్ని తూ.చ. తప్పకుండా పాటించగలదని భుట్టో అన్నారు.

ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి రెండు రింపులు పాకిస్తాన్‌కు కొత్త కాదని భుట్టో అన్నారు.

టీ ఎగుమతులు పెరుగుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 20

జరుగుతున్న ఆర్థిక సంవత్సరంలో మొదటి పాలసు నెలల్లోనూ అంటే ఏప్రిల్ నుంచి జూలై వరకు టేయుకు ఎగుమతులు రికార్డు స్థాయిని అందుకున్నాయి.

కాకినాడి దుక్కఇనుము ఫ్యాక్టరీపై దస్తూర్ కంపెనీ సిఫార్సులు

ఇంకా వెల్లడికాలేదని

అసెంబ్లీలో ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 20

కాకినాడలో దుక్క ఇనుముఫ్యాక్టరి బాస్ ఫర్నేను నెలకొల్పడానికి గల అవకాశాలను గురించి పరిశీలించి దస్తూర్ అండ్ కంపెనీవారి సిఫార్సులు ఇంకా వెల్లడి కాలేదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయాలో తెలియజేశారు.

దుక్క ఇనుము ఫ్యాక్టరి నెలకొల్పడానికి కాకినాడ చాలా అనుకూలమయిన స్థలమని పైలదిల్లాగనలు కాకినాడకు చాలా సమీపంలో ఉన్నాయని, ఇక్కడ ఈ ఫ్యాక్టరినెలకొల్పేపథకంలో ఈ ఫ్యాక్టరి ప్రభుత్వరంగంలో నెలకొల్పబడుతుందని ఏ పరమేశ్వరరావు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి తెలియజేశారు.

80 కోట్ల రూపాయల వ్యయంతో ఏళాళపట్టణంవద్ద తుత్తుబాగం ఫ్యాక్టరి నెలకొల్పాలని కేంద్రప్రభుత్వంనిర్ణయించినదనీ ఈ ఫ్యాక్టరి ఏర్పాటుకు 250 ఎకరాల భూమిని తదితర వాస్తవాలను సమకూర్చడానికి రాష్ట్ర ప్రభుత్వంఅంగీకరించినదని కొలిదరశతో ఈఫ్యాక్టరీలో 88 వేల టన్నుల తుత్తుబాగం ఉత్పత్తవుతుందని ఫ్యాక్టరి నిర్మాణం పూర్తయిన తరువాత మొత్తం 60 వేల టన్నుల తుత్తుబాగం ఉత్పత్తవుతుందని ముఖ్యమంత్రి తెలియజేశారు.

చల్లపల్లి షుగర్ మిల్లు వారు ఈ మిలులో చెరకు గానుగ పరికరాలు నెలకొల్పడానికి తమ చెరకును తిమ్మలాపురానికి తరలించడానికి ఒప్పందం కుదుర్చుకున్నదని 1964/65 సంవత్సరంలో 17885 టన్నుల చెరకు తిమ్మలాపురానికి ఈ షుగర్ మిల్లు రైతులతో ఒప్పందం కుదుర్చుకున్నదని శ్రీ వి విశ్వేశ్వరరావు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఈవిషయంలో చెరకు ఉత్పత్తిదారులు నిన్న ఫిర్యాదును పురస్కరించుకొని ఈ ఫిర్యాదులను విచారించడానికి పరిశ్రమల శాఖ డైరెక్టర్ ఒక అధికారిని నియమించారని ఈ విషయంలో అందరి ఆమోదం పొందిన ఒక మార్గం రూపొందించబడిందనీ ముఖ్యమంత్రి వివరించారు.

గూడూరులోని ప్రభుత్వ గ్లాస్ ఫ్యాక్టరీని మూసివేయడంజరగదని శ్రీ కొండయ్య అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి తెలియజేశారు.

వాలుగు లక్షల 4 వేల రూపాయల పెట్టుబడితో 1949 సంవత్సరంలో ఈ ఫ్యాక్టరీ నెలకొల్పబడినదనీ ఈ ఫ్యాక్టరీలో లాభమేమీరావడం లేదనీ ఈ ఫ్యాక్టరీలో శాశ్వత పద్ధతిపై 119 మంది కార్మికులు పని చేస్తున్నారనీ రోజు కూలీ కార్మికులు 85 మందిఉన్నారనీ, ముఖ్యమంత్రి చెప్పారు.

రాష్ట్రంలో రేడియో ఫోటో ఫ్యాక్టరిని నెలకొల్పే ప్రతిపాదనలేదనీ. అయితే మోటారు వాహనాల భాగాల ఉత్పత్తి మరమ్మతులకు ఒక పారిశ్రామిక క్షేత్రం నెలకొల్పాలన్న రోడ్ ట్రాన్స్పోర్టు కార్పొరేషన్ ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ పి. సత్యనారాయణరాజు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి చెప్పడంజరిగింది.

కోహినూర్ గ్లాస్ ఫ్యాక్టరీ మూసివేత

ఉత్పత్తి వ్యయం పెరిగి పోవడం ఉత్పత్తి చేసిన సమ్మువుల ధరలు తగ్గిపోవడం అధిక సమ్మెలు కార్మికులకు నిర్బంధంగా బోనస్ చెల్లించవలసి రావడంవల్ల కోహినూర్ గ్లాస్ ఫ్యాక్టరి మూసివేయడం జరిగినదని ఈ ఫ్యాక్టరి మే నే జి మెంటు తెలియజేసినదనీ ఈ ఫ్యాక్టరీలో మొత్తం 7 వందలమంది కార్మికులు పనిచేస్తూ ఉండేవారని ముఖ్యమంత్రి తెలియజేశారు.

కొత్తగా చక్కెర ఫ్యాక్టరీలు నెలకొల్పడానికి అనుమతి ఇచ్చే విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం సహకార రంగంలోని చక్కెర ఫ్యాక్టరీలకే ప్రాధాన్యం ఇస్తున్నదని ముఖ్యమంత్రి తెలియజేశారు.

కాశ్మీర్‌పై ప్రభుత్వ విధానానికి జయప్రకాశ్ సమర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 19

కాశ్మీర్‌లో ఆక్రమంగా ప్రవేశించిన సాయుధ పాకిస్తానీయులను తుదముట్టించడానికి భారతప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పూర్తిగా సమర్థిస్తూ, సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నేడొక ప్రకటన చేసారు

ప్రభుత్వం తన సాయుధ బలగాలను ఉపయోగించి పాకిస్తాన్ వెడదనుండి విముక్తిపొందాలని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

ఇటీవల ఇండియాపట్ల పాకిస్తాన్ అవలంబిస్తున్న హింసాత్మకవైఖరి తనకు చాలా విచారం కలుగజేస్తున్నదని ఇటూ ప్రస్తుత కాశ్మీర్‌లోని పరిణామాలకు పాకిస్తాన్ దే బాధ్యతని ఆయన అన్నారు.

ఉభయ దేశాలు కచ్ ఒప్పందాన్ని తోసిపుచ్చడం తన ఆశాభావాన్ని శ్రీ జయప్రకాశ్ వ్యక్తపరచారు.

శివరాంపల్లి ఆశ్రమంలో ఖాదీ శిక్షణాలయం

హైదరాబాద్ ఆగస్టు 20

ఈ మధ్యనే శివరాంపల్లి ఆశ్రమ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ థోకర్సీలాల్ కాడియా ఆఫీసులో జరిగిన ఆశ్రమ ధర్మకర్తల సమావేశంలో ఖాదీ ప్రతిష్ఠాన విద్యాలయం ప్రారంభించవలెనని నిర్ణయించారు. ఆశ్రమంలో పొగుకుపున్న వ్యవసాయం, మానేగానుగ ప్రకృతి చికిత్స దంపుడుబియ్యం మొదలగు కార్యక్రమాలను సువ్యవస్థితంగా పాటించాలని నిర్ణయించారు. ప్రత్యేక అభ్యోనంమీద పై సమావేశంలో అఖిల భారత సర్వసేవా సంఘ కార్యదర్శి శ్రీ రాధాకృష్ణ పాల్గొన్నారు.

పాకిస్తానీ దుండగుల తరిమి కొట్టడానికి చర్య పార్లమెంట్‌లోని ముస్లిమ్

సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 19

పార్లమెంటులోని ముస్లిం కాంగ్రెస్ సభ్యులు పాకిస్తాని అతిక్రమణదారులపై ప్రభుత్వం కఠిన చర్య తీసికొని వారిని తరిమివేయవలసిందని, ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నే డొక విజ్ఞప్తి చేసారు.

మంత్రుల భిన్నాభిప్రాయ ప్రకటనలపై జయప్రకాశ్ నారాయణ్ విమర్శలు

హైదరాబాద్, ఆగస్టు 20 (యు ఎన్ ఐ)

ప్రధాన మంత్రితో మంత్రులు బహిరంగంగా భిన్నాభిప్రాయాలు ప్రకటించడం రాజకీయ క్రమశిక్షణకు రాహిత్యాన్ని విచ్ఛిన్నకర ధోరణులను సూచిస్తున్నదని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడక్కడ అన్నారు.

ప్రెస్ రిపోర్టర్ల గిల్డ్‌లో మాట్లాడుతున్న శ్రీ జయప్రకాశ్ మన దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం విఫలమైనదన్న తమ అభిప్రాయం ఇంకా దృఢపడినదని, ప్రత్యామ్నాయ వ్యవస్థను కనుగొనడం అవసరమని అన్నారు.

పార్టీ రహిత ప్రజాస్వామ్య వ్యవస్థ సాంకేతికంగా అభివృద్ధి చెందిన దేశాలలో పాల్గొనవుతుందని, అటువంటి దేశాలలో వివిధ రాజకీయ పార్టీలు కార్యక్రమాలలో చాలా స్వల్పమైన తేడా ఉండటం దీనికి కారణమని అన్నారు.

ప్రధాన మంత్రిని నవర్థిస్తూ శ్రీ జయప్రకాశ్ ప్రణాళిక ఫలితాలు సామాన్యునికి అందుబాటు అయేటట్టు చేయాలని, ప్రణాళిక అమలులో విరామం ఇవ్వాలని అన్నప్పుడు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పరిస్థితి పట్ల ఆలోచిస్తున్నారనీ అయితే ఈ విషయాన్ని గురించి ఆలోచించడానికి ఎక్కువ సమర్థులైన వారుగా భావించబడుతున్నవ్యక్తులు ఆయనపై ప్రభావం వేసి ఆయన అభిప్రాయాలను మార్చారు.

భారత-పాక్ ఘర్షణ

భారత పాకిస్తాన్‌ల మధ్య ఇప్పుడు జరుగుతున్న సంఘర్షణ గురించి ఉభయ దేశాల పత్రికలలో పడుతున్నవార్తలు కూడా పూర్తిగా నిజం కాదని జయప్రకాశ్ అన్నారు. ఢిల్లీ, కలకత్తా, కరాచీ ధాకాలనుండి వెలువడే పత్రికలలో ఈ సంఘర్షణల గురించి వెలువడిన వార్తలను వెలలోజలపాటు గాంధీ ఇన్‌స్టిట్యూట్ వారు పరిశీలించిన తర్వాత ఈ అభిప్రాయానికి వచ్చారని ఆయన చెప్పారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ జయప్రకాశ్ పాకిస్తాన్ పత్రికలు ఇండియా పట్ల చూపుతున్నంత ద్వేషం భారతీయ పత్రికలు పాకిస్తాన్ పట్ల ప్రదర్శించడం లేదనీ, అంతర్జాతీయ వివాదాలన్నిటి విషయంలోకూడా పత్రికలలో వార్తలు ఈ విధంగాఉంటున్నాయని శ్రీ జయప్రకాశ్ అన్నారు. బహుశా దీనికి కారణం సమాచారశాఖ అధికారులు తప్పుడు సమాచారం ఇవ్వడమే కావచ్చునని అన్నారు.

బాగాలాండ్‌లో క్రిస్తానీ మిషనరీలు రాజకీయాలలో పాల్గొనడంలేదని అంటే కొందరికి నచ్చకపోవచ్చునని అయితే అది వాస్తవమని ఆయన అన్నారు. పత్రికల వారికి గట్టి వ్యవస్థ ఉండాలని ప్రభుత్వం, యాజమాన్యవర్గం జోక్యాన్ని నివారించారని ఆయన అన్నారు. టరిమిమెషీను ప్రదర్శిస్తే బాగాలాండ్ సమస్య పరిష్కారమై తీరుతుందనిఆయన ఆశాభావం ప్రకటించారు

వ్యవసాయంపట్ల చిన్నచూపు చూడడం నెహ్రూ ఫిలాసఫీలోని పెద్దలోపమని శ్రీ జయప్రకాశ్ అన్నారు. దేశంలో ఉన్న ఎక్కువలా భూములన్నిటిని దోపలా భూములుగా మార్చినట్టయితే దేశంలో ఆహారసమస్యే ఉండేదికాదని ఆయన అన్నారు.

ముఖ్య విషయాలుంటేనే మంత్రుల ప్రసంగాలు రేడియోలో ప్రసారం

న్యూఢిల్లీ, ఆగస్టు 20

ఆకాశవాణి వార్తలలోనూ, వార్తా వాహినులలోనూ మంత్రుల ప్రసంగాలను గురించి ప్రసారం చేసేటప్పుడు వార్తలుగా వాటికుండే ప్రాధాన్యాన్నిబట్టి మాత్రమే ఆయా విశేషాలను ప్రసారం చెయ్యవలసిందని ఆకాశవాణి వార్తా విభాగానికి ప్రభుత్వం ఆదేశాలు పంపింది. అంతేకాక వార్తలలోనూ, ఇతర ప్రసారాలలోనూ అధికారేతర వర్గాలవారి దృక్పథాలకూ, వారి కార్యక్రమాలకూ సముచిత ప్రాధాన్యం కల్పించవలసిందిగా ఆకాశవాణి అధికారులకు పలహా ఇవ్వటం జరిగింది

రేడియో సమాచారశాఖ మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఈ విషయాలు ఈ వేళ రాజ్యసభలో తెలియచేశారు.

88 తాజా స్కాలర్‌షిప్పు ఋణాలు మంజూరు

కెనరాబ్యాంకు 1965-66 సంవత్సరానికి ఋణ స్కాలర్ షిప్పులు మంజూరు చేయడానికి గాను 88 మంది విద్యార్థులను ఎన్నుకున్నది. దేశంలో వివిధ ప్రాంతాలనుంచి ఎన్నికైన వీరందరూ దేశంలో వివిధ కళాశాలలో వైద్య, ఇంజనీరింగు మరియు లా కాలేజీలలో విద్యనభ్యసిస్తారు. ఈ విధమైన సహాయం పొందుతున్న విద్యార్థుల మొత్తం సంఖ్య 460, మంజూరయిన మొత్తం రు 5 06 750/—

నడుస్తున్న సంవత్సరానికి దరఖాస్తులు తీసుకోబడవు వచ్చే సంవత్సరం సహాయం కోరదలచిన విద్యార్థులు సెక్రటరీ కెనరా బ్యాంక్ జూబిలీ ఎడ్యుకేషన్ ఫండ్ 112 జయరామ రాజేంద్రరోడ్ బెంగుళూరు-2 చిరునామాకు వచ్చే సంవత్సరం మే/జూన్ నెలలో వ్రాయాలి.

కెనరా బ్యాంక్ లిమిటెడ్

వ్యవస్థాపన: 1906

రిజిస్టర్డ్ కార్యాలయం: మంగుళూరు

అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం: బెంగుళూరు

ఆకాశవాణి

ఆదివారం 22-8-1965

హైదరాబాద్-ఎ

405.4 మి (740 కిలోహెర్జ్)

ఉ. 6-30 మ.ప్రభాతం. కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని (విజయవాడ మండి కిలె) 6-55 మాస్తిముత్యాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 లలిత సంగీతం 7-30 అమరవాణి (విజయవాడ మండి కిలె) 7-45 పాండురంగ పరాకు; సితార్ 8-00 ఆంగ్లంలో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 మరాటి లోతకు 9-00 వాతావరణ సూచన, బహ్రోంకిలెయ 9-30 కన్నడ లోతకు 10-00 వర్గం; హిందీలో కదంబ కార్యక్రమము 11-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 చిత్రగీత్ 1-00 రంగవల్లి; స్త్రీల కార్యక్రమము 1-40 స్వరవల్లరి, నిలయవిద్వాంసులు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, 2-10 ఉర్దూలో వార్తలు 2-20 కాలవిహారం 3-00 నాటిక (విజయవాడ మండి కిలె) 4-00 ప్రసార సమాప్తి

సా 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం 6-00 పద్యపఠనం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రస్తుతాంశం 6-30 వ్యవసాయక విషయాలు (విజయవాడ మండి కిలె) 7-00 తెలుగులో వార్తలు 7-15 విశేషాలు ధరలు, వాతావరణం (విజయవాడ మండి కిలె) 7-30 సమస్యాపూరణం (విజయవాడనుండి కిలె) 7-45 ప్రాచీన మర్మక శాస్త్రాలు ప్రవచనం 7-55 విరామ సంగీతం 8-15 ఈమాసపుపాట 8-20 పగడ వాడివగర (శోతలకు) 8-45 పరిచయ పత్రం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ప్రసంగం (ఉర్దూ) 9-40 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 9-45 వహర్కలి; నాటిక (ఉర్దూ) 10-15 పాండురంగ పరాకు సితార్ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్-బి

కడప

265.5 మీ (1130 కిలోహెర్జ్)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోహెర్జ్)

సా. 3-00 మండి రాగ 9-30 వరకు

89.42 మీ (3355 కిలోహెర్జ్)

(హైదరాబాద్ మాతమే)

ఉ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోహెర్జ్)

8-00 హైదరాబాద్ ఎ వలె 9-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోహెర్జ్)

(హైదరాబాద్ మాతమే)

మ: 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 గానమధ 2-20 హైదరాబాద్ ఎ వలె 4-00 ప్రసారసమాప్తి.

60-12 మీ (4990 కిలోహెర్జ్)

సా: 6-30 హైదరాబాద్ ఎ వలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వలె 8-10 చిత్రసీమ 8-45 హైదరాబాద్ ఎ వలె 9-30 ఎమ్. ఎల్. వసంతకుమారి 10-30 హైదరాబాద్ ఎ వలె 10-35 వాతావరణ సూచన. ప్రసారసమాప్తి. జనగణమన.

విజయవాడ

351.1 మీ (840 కిలోహెర్జ్)

ఉ: 6-30 సుప్రభాతం ప్రసార విశేషాలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని త్యాగరాజు కృతులు 6-55 మాస్తిముత్యాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 ప్రాంతీయ 7-30 అమరవాణి 7-45 సుబ్బలక్ష్మి సంగీత్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 లొమ్మరిల్లు పిల్లల కార్యక్రమము 9-15 ప్రసార సమాప్తి.

మ: 12-30 ఎ. లలితాదేవి 1-00 రంగవల్లి (హైదరాబాద్ నుండి కిలె) 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. ప్రసారసమాప్తి.

సా: 5-30 అడిని మనిషి నాటిక 4-00 ప్రసార సమాప్తి.

సా: 6-30 స్థానిక ప్రకటనలు 6-35 వీరఝాన్సీ బుర్రకథ 6-00 పద్యపఠనము 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రస్తుతాంశం 6-30 వ్యవసాయిక విషయాలు (హైదరాబాద్ నుండి కిలె) 7-00 తెలుగులో వార్తలు 7-15 విశేషాలు (హైదరాబాదు మండి కిలె) 7-30 పరవళినోదిని సమస్యాపూరణం 7-45 ఫిల్మ్ సంగీతం 8-00 రామపరవు సుబ్బారావు. వీణ 8-45 విరామ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-25 విరామ సంగీతం 9-30 రాగధరణ 9-45 లలిత సంగీతం 10-00 ఎ. లలితాదేవి 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన. ప్రసారసమాప్తి. జనగణమన.

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors at the Deccan Chronicle Press. 36. Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E., Editor: Gora Sastry.

సర్వోదయ సాహిత్య విక్రయ కేంద్రాలు

హైదరాబాద్, ఆగస్టు 20

స్వాతంత్ర్య దినోత్సవం నాడు నాంపల్లి సికింద్రాబాదు రైలుస్టేషన్లలో సర్వోదయ సాహిత్య విక్రయకేంద్రాలు ప్రారంభించబడ్డాయి. నాంపల్లి విక్రయ కేంద్రానికి శ్రీ రాం కిషన్ ధూత్ సికింద్రాబాదు కేంద్రానికి శ్రీ ప్రభాకర్ జోషిలను వెలిగించి ప్రారంభోత్సవం గావించారు. సర్వోదయ విచార ప్రచార ట్రస్టు, హైద్రాబాదువారి అనిరత కృషివల్ల యీ కార్యక్రమం జయప్రదంగా జరిగింది. శ్రీ బిరిదీచంద్ చౌదరి థోకర్సీలాల్ కపాడియా ధన్యవాదాలర్పించారు.

దక్షిణ వియత్నామ్ నష్టాలపై చైనా వార్తా సంస్థ ప్రకటన

పీకింగ్, ఆగస్టు 19 (ఎ. ఎఫ్. పి)

వియత్నాంగ్ దళాలు గత వారంలో దక్షిణ వియత్నామ్ పక్షానికి చెందిన 7728 మందిని చంపడంగాని, గాయపరచడంగాని జరిగినట్టు పనలైనా వార్తా సంస్థ ప్రకటించినది.

మరణించిన, గాయపడిన దక్షిణవియత్నామ్ పక్ష సైనికులలో దక్షిణ వియత్నామ్ ప్రభుత్వ సైనికులు అమెరికన్లు ఆస్ట్రేలియన్లు కూడా ఉన్నట్టు సైగాన్ వార్తా సంస్థ వివరించినది

లాలైలో "శత్రువులపైకి" చెందిన 55 విమానాలను వియత్నాంగ్ సైనికులుకూల్చి వేసారని కూడా పత్రికటనలో పేర్కొన్నారు.

నూనె మండలాల ఏర్పాటుకు గుజరాత్ పి సి సి అధ్యక్షునిసూచన

అహమదాబాద్, ఆగస్టు 20 (పిటిఐ)

వంటనూనెం స్వేచ్ఛా వ్యాపారానికి వ్యక్తిచెప్పి నూనెమండలాలను ఏర్పాటు చేయాలని అహమదాబాద్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఇంద్రకమ్‌లాల్ షా పత్రికలో విన్నవించారు.

ఈ వ్యవహారంపైన రాష్ట్రంలో రక్తపాతంగనుక జరిగినట్టయితే దానికి కేంద్రానిదే బాధ్యత అని ఆయన కేంద్ర ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంకు వ్రాసిన ఒక లేఖలో హెచ్చరించారు.

మెటల్ వర్క్స్

Utility

బి 5, 6 ఇండస్ట్రియల్ ఎస్టేట్

పనత్‌నగర్, హైదరాబాద్-18 [ఆంధ్రప్రదేశ్]

ఇందుకు సంబంధించిన వారందరికీ ఇందుమూలముగా తెలియజేయడమేమనగా దిగువ తెలిపిన

Utility నమూనాలు

బాక్స్ యింటు మెటల్స్. యుటిలిటి మెటల్ వర్క్స్ వారు తమ ప్రొడక్షన్లు, స్టీలు ఫర్నిచరు మరియు వేరే రాలకు ఉపయోగిస్తున్న కారణంగా వారి వ్యంత ఆస్తి అయివున్నాయి.

RHINO BRAND — ELEPHANT BRAND — HIPPO BRAND

అందువలన వీటిని అనుకరించడంగాని, అతిక్రమించడంగ